

# మనం ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

www.manamepaper.com శుక్రవారం | 16 | అక్టోబర్ | 2026| పేజీలు : 21

## భూ రీ సర్వేలో తప్పులకు తావు లేదు..

- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు!
- బట్టుపల్లిలో భూ రీ సర్వే పనులపై కలెక్టర్ అంకిత్ క్షేత్రస్థాయి పరిశీలన..
- కరకగూడెం పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ
- మెడికల్ ఆఫీసర్కు ఛార్జ్ మెమో..
- ఇద్దరు అవుట్సోర్సింగ్ జీఎన్ఎంల తొలగింపునకు ఆదేశాలు

18 లో



## మల్లెపూల వాగుకు గోదావరి జలాలు మళ్లింపు

- జలసిరులు కురిపించే ప్రజానాయకుడు మంత్రి తుమ్మల
- ముమ్మరంగా మొదలైన సీతారామ కాలువ పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న దమ్మపేట మండల రైతులు

13 లో





## ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపికలో రాజకీయ వివక్ష

- లాటరీ పద్ధతిలో నిజమైన లబ్దిదారులను ఎంపిక చేయాలి
- 22న కలెక్టరేట్ వద్ద సర్పంచులతో కలిసి ఆందోళన
- విపక్షాల నిర్ణయం

20 లో



## పట్టభద్రుల ఓటరు నమోదును వేగవంతం చేయాలి

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్
- నియోజకవర్గ ఇన్చార్జిలతో డిసిసి అధ్యక్షుడు సమీక్ష



20లో..

- ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అధికార దుర్వినియోగం
- అర్హులకు అన్యాయం.. కాగితాలకే నిబంధనలు పరిమితం
- కాంగ్రెసేతర సర్పంచులు జాబితాల బుట్టదాఖలు
- 22న విపక్షాల ఆందోళనకు పిలుపు



# కాంగ్రెస్ కార్యకర్తలకే ఇండ్లు..!



**ఖమ్మం, అక్టోబర్ 15(మనం బ్యూరో) :** కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తూ పేదలకు అన్యాయం చేస్తున్నాయని విపక్షాలు మండిపడుతున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కుతూ కాంగ్రెస్సేతర సర్పంచ్‌లు ఇచ్చిన జాబితాలను బుట్టదాఖలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 22న ఆందోళన చేయాలని విపక్షాలు నిర్ణయించారు. ఈ మేరకు సిపిఐ కార్యాలయంలో సిపిఐ, సిపిఎం, మాస్లైన్, బిఆర్ఎస్ నేతలు సమావేశవుయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రవేశపెట్టింది. అర్హులైన పేదలకు ఇళ్లు కేటాయించకుండా, కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ జెండా కప్పుకున్న వారికే ప్రాధాన్యమిస్తూ ఇళ్లను మంజూరు చేస్న?తన్నారని, ఇది పూర్తిగా ప్రజాస్వామ్య విరుద్ధమని ఇటీవల జరిగిన మీడియా సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు వివుర్శించారు. వాస్తవ పరిస్థితులను

- మిగతా 2లో..

## 'కాయకల్ప్'లో భద్రాద్రి జిల్లా ఆసుపత్రులకు 6 అవార్డులు

- 5 ఆసుపత్రులకు ఆరు అవార్డులు
- ఒక రాష్ట్రస్థాయి అవార్డుతో పాటు ప్రతి ఆసుపత్రికి ఒక అవార్డు
- రాష్ట్రం లో 100 శాతం అవార్డులతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రికార్డు
- రాష్ట్రంలో ఏకైక 'ఎకో ఫ్రెండ్లీ' రాష్ట్ర అవార్డు పొల్వంచకు

2 లో



# కాంగ్రెస్ కార్యకర్తలకే ఇళ్లు

(మొదటిపేజీ తరువాయి)

గవునిస్తే... ఆ ఆరోపణలు వాస్తవాలేనని తేటతెల్లవుయ్యాయి. ఐదేళ్ల కాలంలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ప్రతీ నిరుపేద కుటుంబానికి నీడ కల్పిస్తామని ఎన్నికల సవుయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చాక అర్హులైన పేదలందరికీ ఇళ్లు కేటాయిస్తామని ప్రభుత్వం పేర్కొంది. మొదటి విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల ఇళ్లు ప్రకటిస్తూ, అర్హుల ఎంపిక కోసం ఎల్-1, ఎల్-2, ఎల్-3 వర్గీకరణను రూపొందించారని తెలిపారు. సొంత స్థలం ఉండి ఇల్లు లేని వారిని, రేకుల ఇళ్లు లేదా చిన్న గుడిసెలలో నివాసముంటున్న అత్యంత నిరుపేదలను మొదటగా ఆదుకుంటామని ప్రకటించింది. ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు గాను మొదటి పేజ్‌లో 16,872 ఇళ్లు, రెండో పేజ్‌లో 10,400 ఇళ్లు మంజూరయ్యాయి. ఆచరణలోకి వచ్చేసరికి ప్రభుత్వం చెప్పిన నిబంధనలన్నీ కాగితాలకే పరిమితమయ్యాయి. క్షేత్రస్థాయిలో అధికార పార్టీ నాయకుల ఇష్టారాజ్యమే నడుస్తోంది. సర్పంచ్ చైర్మన్గా ఉండే ఇందిరమ్మ కమిటీలు ఇచ్చిన ఆమోదిత జాబితాల ప్రకారమే ఇళ్లు కేటాయించాలని నిబంధనలు చెబుతున్నాయి. జిల్లాలో కాంగ్రెసేతర సర్పంచులు ఉన్న గ్రామాల్లో వారు ఇచ్చిన జాబితాలను కనీసం పరిగణనలోకి కూడా తీసుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తిరుమలాయపాలెం మండలంలోని ఎదుళ్ల చెర్వు, ఎం.వెంకటాయపాలెం, కొదుమూరు, నేలకొండపల్లి, పాలేరు, నాయకన్ గూడెం, వుల్లేపల్లి, గట్టు సింగారం, నేలపట్ల, మధిర తదితర ప్రాంతాల్లో సర్పంచులు నిబంధనల ప్రకారం అత్యంత అర్హులైన పేదల పేర్లతో జాబితా ఇస్తే, అందులో ఒక్కరికి కూడా ఇల్లు మంజూరు చేయకపోవడం గవునార్హం. కొన్ని గ్రామాల్లో ఎల్-1 కేటగిరీలో అర్హులైన నిరుపేదలు ఉన్నప్పటికీ, వారికి ఇవ్వకుండా రాజకీయ ఒత్తిళ్లతో ఎల్-2, ఎల్-3 లో ఉన్న కాంగ్రెస్ నాయకుల అనుచరులకే కట్టబెడుతున్నారనే వివుర్శలు ఉన్నాయి. వురికొన్ని చోట్ల మంజూరైన ఇళ్లకు అర్హులు లేరనే నెపంతో వెనక్కి పంపడం లేదా ఇతర పార్టీలకు చెందిన పేదలను కాంగ్రెస్ కండువా కప్పుకుంటేనే ఇళ్లు ఇస్తామని బెదిరింపులకు గురిచేయడం జరుగుతోందని విపక్షాలు వివుర్శలు చేస్తున్నాయి.

**లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలి**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయింపు సమయంలో గ్రామసభలు నిర్వహించి, అర్హులైన పేదలందరినీ గుర్తించి, పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా ఇళ్లను ఎంపిక చేశారు. దీనివల్ల ఎలాంటి వివాదాలు లేకుండా అర్హులకు ఇళ్లు దక్కాయి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అటువంటి పారదర్శక విధానాన్ని అమలు చేయాలని, గ్రామసభలు, సర్పంచుల కమిటీ నిర్ణయించిన జాబితాల ప్రకారం ఇళ్లను కేటాయించాలని విపక్షాలు కోరుతున్నాయి.

**22న కలెక్టరేట్ ఎదుట ఆందోళన**

అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని, రాజకీయ జోక్యం తప్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22న కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించాలని సిపిఐ, సిపిఎం, బిఆర్ఎస్, సిపిఐ (ఎంఎల్)మాస్స్, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీల -సంయుక్త సమావేశం నిర్ణయించింది. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విపక్షాల సమావేశం జరిగింది. ఇందిరమ్మ పథకం లబ్దిదారుల ఎంపికకు సంబంధించి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి సరైంది కాదని, కండువా కప్పుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలనే లబ్దిదారులుగా ఎంపిక చేస్తున్నారని విపక్షాలు తప్పుబట్టాయి.

**నిబంధనలు పాటించడం లేదు : సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రభుత్వం నిబంధనలు పాటించడం లేదు. సర్పంచ్ నేతృత్వంలో లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేయాలి. ప్రతిపక్ష పార్టీల సర్పంచ్‌లు ఉన్న చోట వారు ఇచ్చే జాబితాను పక్కన బెడుతున్నారు. అర్హులైన వారికి ఇళ్లు ఇవ్వడం లేదు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రాజకీయ అస్త్రంగా వాడుకుంటున్నారు. రాజకీయ ప్రయోజనం కోసం వాడుకుంటూ పథకాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. అధికారులు నిమిత్త మాత్రులుగా మిగిలిపోతున్నారు. ఎంఎల్ఏ, మంత్రి క్యాంప్ కార్యాలయాల నుండి వచ్చిన జాబితాలను మాత్రమే ఫైనల్ చేస్తున్నారు. దీంతో అర్హులకు ఇళ్లు రావడం లేదు. అందుకే విపక్షాల నేతృత్వంలో 22న ఆందోళన నిర్వహించనున్నాం. ఈ ఆందోళన జయప్రదం చేయాలని కోరుతున్నాం.

# 'కాయకల్ప్'లో భద్రాద్రి జిల్లా ఆసుపత్రులకు 6 అవార్డులు



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 15 (మనంప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టివివిపి ఆసుపత్రులు కాయకల్పలో సత్తా చాటాయి. మార్చి 2026 లో కాయకల్ప్ నాణ్యతా ప్రమాణాల పరిశీలనకు హాజరైన జిల్లాలోని 5 టీవీవీపీ ఆసుపత్రులకు 6 రాష్ట్రస్థాయి అవార్డులు లభించాయి. పరిశీలనకు వెళ్లిన ప్రతి ఆసుపత్రి అవార్డు సాధించి 100 శాతం విజయాన్ని నమోదు చేసింది. ఒక్కో అవార్డుకు రూ.1 లక్ష చొప్పున మొత్తం రూ.5 లక్షల ప్రైజ్మనీ తో పాటు పాల్వంచ ఆసుపత్రి కి రాష్ట్ర ఎకో ఫ్రెండ్లీ అవార్డు కి 5 లక్షల తో కలిపి మొత్తం 10 లక్షలు జిల్లాకు లభించనుంది. ఎకో ఫ్రెండ్లీ విభాగం లో ప్రకటించిన ఏకైక రాష్ట్ర అవార్డు పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కి రావడం విశేషం గా నిలిచింది.

**5 ఆసుపత్రులకు 6 అవార్డులు...**

సి హెచ్ సి పాల్వంచకు ఎకో ఫ్రెండ్లీ, కమెండేషన్ అవార్డు, ఏరియా ఆసుపత్రి , భద్రాచలంకు, ఏరియా ఆసుపత్రి – ఇల్లెందు, ఏరియా ఆసుపత్రి – అశ్వారావుపేట కమెండేషన్ అవార్డులు లభించాయి. అందులో అశ్వారావుపేట, ఏరియా ఆసుపత్రి – మణుగూరు తొలిసారిగా కాయకల్ప్ నాణ్యతా ప్రమాణాల పరిశీలనలోనే అవార్డులు సొంతం చేసుకున్నాయి. పాల్వంచ సిహెచ్ సి కు లభించిన ఎకో ఫ్రెండ్లీ అవార్డే జిల్లాకు దక్కిన ప్రత్యేక రాష్ట్రస్థాయి అవార్డు. పాల్వంచకు రెండు అవార్డులు, మిగిలిన నాలుగు ఏరియా ఆసుపత్రులకు ఒక్కొక్కటి చొప్పున మొత్తం ఆరు అవార్డులు లభించాయి.

**తొలిసారే.. అయినా అవార్డుల పంట...**

మణుగూరు, అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రులు తొలిసారిగా కాయకల్ప్ నాణ్యతా ప్రమాణాల పరిశీలనకు హాజరై అవార్డులు సాధించడం విశేషం. జిల్లాలో కాయకల్ప్ నాణ్యతా ప్రమాణాల పరిశీలనకు వెళ్లిన అన్ని 5 ఆసుపత్రులు అవార్డులు సాధించడం ఇదే తొలిసారి. దీంతో జిల్లా టీవీ విపి చరిత్రలో ఇది ఒక కొత్త అధ్యాయంగా నిలిచింది.

**– పరిశుభ్రత.. నాణ్యతకు కాయకల్ప్...**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, ఇన్ఫెక్షన్ కంట్రోల్, పర్యావరణ పరిరక్షణ, రోగులకు అందించే సేవలు, ఆసుపత్రి నిర్వహణ, నాణ్యతా ప్రమాణాల మెరుగుదల వంటి అంశాలను కాయకల్ప్లో పరిశీలిస్త?

**సమష్టి కృషితోనే విజయం....**

గత జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆసుపత్రులకు అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక సహకారం అందించారు. ప్రస్తుత జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటిడిఏ పిఓ బి రాహుల్ కూడా నిరంతరం సహకరిస్తున్నారు. డి సి హెచ్ ఎస్ డాక్టర్ జి రవి బాబు ప్రత్యేక చొరవ తీసుకుని అన్ని ఆసుపత్రుల సిబ్బందిని సమన్వయం చేస్తూ కాయకల్ప్ ప్రమాణాలపై శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, ముఖ్యంగా తొలిసారి పరిశీలనకు హాజరైన ఆసుపత్రులు కూడా అవార్డులు సాధించేలా ప్రత్యేకంగా కృషి చేశారు. ఈ సందర్భంగా డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు మాట్లాడుతూ, జిల్లా టీవీ విపి చరిత్రలో ఇది గొప్ప మైలురాయని, కాయకల్ప్ నాణ్యతా ప్రమాణాల పరిశీలనకు వెళ్లిన 5కి 5 ఆసుపత్రులు అవార్డులు సాధించడం, 100 శాతం విజయాన్ని నమోదు చేయడం ఎంతో గర్వకారణమని, సిబ్బంది ఈ అవార్డులను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పూర్తి అంకితభావంతో, నిబద్ధతతో పనిచేశారు. వారి సమష్టి కృషి, అంకితభావం వల్లే ఈ ఘనత సాధ్యమైందని, అవార్డు సాధించిన ప్రతి ఒక్క సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. జిల్లా టీవీ విపి ఆసుపత్రుల్లో' నాణ్యతా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యం. త్వరలో ఏరియా ఆసుపత్రి భద్రాచలంలో అంతర్జాతీయ స్థాయి నాణ్యతా ప్రమాణాల ఐ ఎస్ ఓ సర్టిఫికేషన్ సాధించేందుకు కృషి చేస్తామని, భద్రాద్రి టీవీ విపి చరిత్రలో ఇది కొత్త అధ్యాయమని డాక్టర్ రవి బాబు తెలిపారు.

# బహ్రెయిన్‌లో నర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

## జిల్లా ఉపాధి కల్పన అధికారిణి మాధవి

**ఖమ్మం, అక్టోబర్ 15(మనం న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖకు చెందిన తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కాం) ద్వారా బహ్రెయిన్‌లో ఉద్యోగాల కోసం లైసెన్స్డ్ ప్రాక్టీషనర్ నర్సులు (ఎల్పీ ఎన్), నర్స్ టెక్నీషియన్ (ఎన్ టి) పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హోమ్‌కేర్ సేవల్లో (ఇంటి వద్ద రోగులకు సంరక్షణ) అర్హత, అనుభవం ఉన్న నర్సింగ్ నిపుణులకు ఈ ఉద్యోగ అవకాశాలు కల్పించబడినట్లు, అభ్యర్థుల ఎంపిక వారి విద్యార్హతలు, సంబంధిత పని అనుభవం, క్లినికల్ నైపుణ్యాలు, ఆంగ్ల భాషలో సంభాషించే సామర్థ్యం ఆధారంగా జరుగుతుందని అన్నారు. ఇట్టి ఉద్యోగాలకు 20 నుండి 40 సంవత్సరాల వయస్సు కలిగిన స్త్రీ, పురుషులిద్దరూ అర్హులని, నర్స్ టెక్నీషియన్ పోస్టుకు కనీసం 1 సంవత్సరం, లైసెన్స్డ్ ప్రాక్టీషనర్ నర్స్ పోస్టుకు కనీసం 2 సంవత్సరాల పని అనుభవం ఉండాలని తెలిపారు. నర్స్ టెక్నీషియన్ కు నెలకు రూ. 73,000/-, లైసెన్స్డ్ ప్రాక్టీషనర్ నర్స్ కు నెలకు రూ. 95,000/- వేతనం చెల్లించబడుతుందని తెలిపారు . ఈ ఉద్యోగాలకు ప్రోమెట్రిక్ పరీక్ష అవసరం లేదని, ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగ వీసా, విమాన ప్రయాణ టికెట్, నిర్దేశిత పికప్ / డ్రాప్ పాయింట్‌కు రవాణా సౌకర్యం, ఉచిత వసతి సౌకర్యం, ప్రాథమిక వైద్య భీమా అందుతాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు మరిన్ని వివరాలకు తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ఫోన్ నంబర్: 08035524946 ద్వారా సంప్రదించవచ్చని ఆ ప్రకటనలో తెలిపారు.

# మీడియా అక్రిడిటేషన్ కార్డుల గడువు నవంబర్ 25 వరకు పొడిగింపు

**– టియూడబ్ల్యూ జే ఎఫ్ జిల్లా అధ్యక్షుడు యాకూబ్ పాషా**



**కొత్తగూడెం, అక్టోబర్ 15(మనం న్యూస్):** తెలంగాణలో 2022లో జారీ చేసిన మీడియా అక్రిడిటేషన్ కార్డుల చెల్లుబాటు గడువును నవంబర్ 25, 2026 వరకు పొడిగిస్తూ హైకోర్టు గురువారం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు యండీ. యాకూబ్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ నిబంధనలు-2025ను సవాలు చేస్తూ టిడబ్ల్యూజెఎఫ్ తదితర జర్నలిస్టు సంఘాలు హైకోర్టు లో దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుందని, కొత్త నిబంధనలపై ప్రధాన పిటిషన్ల తుది విచారణను నవంబర్ 25న చేపట్టనున్నట్లు హైకోర్టు వెల్లడించిందని తెలిపారు.

# ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

**-ఏఐటియుసి నాయకులు శింగు నర్సింహారావు**

**ఖమ్మం, అక్టోబర్ 15(మనం న్యూస్):** ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివక్ష విడనాడి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి జాతీయ సమితి సభ్యులు శింగు నర్సింహారావు డిమాండ్ చేశారు. ఎన్హెచ్‌ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు పాలకులు తాత్సరం చేస్తున్నారని ప్రధానమైన రంగాలకు సంబంధించిన ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూల వైఖరి ప్రదర్శించడం లేదని ఆయన ఆరోపించారు. గురువారం ఖమ్మం కలెక్టరేట్ వద్ద గల ధర్నాచౌక్లో సమ్మె చేస్తున్న ఎన్హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మెకు ఏఐటియుసి -పక్షాన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా నర్సింహారావు మాట్లాడుతూ వైద్య రంగంలో కాంట్రాక్ట్, -అవుటసోర్సింగ్ పేరుతో ఉద్యోగులను నియమించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. దేశ వ్యాప్తంగా ఎన్హెచ్‌ఎంలో 17 లక్షల మంది పని చేస్తుండగా తెలంగాణలో 17వేల మంది దశాబ్ద కాలంగా పనిచేస్తున్నారని శింగు నర్సింహారావు తెలిపారు. వీరి భవిష్యత్తును పాలకులు అంధకారంగా మార్చారని గత్యంతరం లేక శ్రమ దోపిడీకి గురవుతున్నారని వీరికి కనీసం పిఎఫ్, ఈఎస్ఐ తదితర చట్టబద్ధ హక్కులు



ఏవి అమలు కావడం లేదని ఆయన తెలిపారు. కనీసం హెల్త్ కార్డులు కూడా లేవని కొన్ని రాష్ట్రాలు వీరిని పర్మినెంట్ చేశారని రాష్ట్రంలో కూడా పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగులను బెదిరించడం సరికాదన్నారు. మద్దతు తెలియజేసిన వారిలో ఏఐటియుసి జిల్లా గౌరవాధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

మనం



# ఖమ్మం

ఖమ్మం కార్పొరేషన్- ఖమ్మం అర్బన్ - రఘునాధపాలెం

## 14,15వ డివిజన్లో వైభవంగా అట్ల బతుకమ్మ వేడుకలు



- కోలాహలంగా సాగిన 5వ రోజు సంబరాలు

**ఖమ్మం, అక్టోబర్ 15(మనం న్యూస్) :** తెలంగాణ సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలు ఖమ్మం నగరంలో అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఖమ్మం నగరంలోని 14,15వ డివిజన్లో బతుకమ్మ వేడుకలు ఐదవ రోజు అట్టహాసంగా జరిగాయి. ఐదవ రోజైన ఈ వేడుకను స్థానిక మహిళలు భక్తిశ్రద్ధలతో, కోలాహలంగా “అట్ల బతుకమ్మ”గా జరుపుకున్నారు. ఈసందర్భంగా సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు మాట్లాడుతూ. ఐదవ రోజు బతుకమ్మ వేడుకల్లో భాగంగా మహిళలు బియ్యప్పిండి, మినప పిండితో తయారు చేసిన అట్లను (దోశలను) నైవేద్యంగా సమర్పించారు. అందుకే ఈ రోజును “అట్ల బతుకమ్మ”గా పిలుస్తారని తెలిపారు. డివిజన్‌లోని మహిళలు, యువతులు ఉదయం నుంచే పూలను సేకరించి, అందమైన గౌరమ్మను తయారు చేసుకున్నారని. సాయంత్రం వేళ బతుకమ్మలను రంగురంగుల పూలతో సర్దిన బతుకమ్మలను మహిళలంతా సిపిఐ శాఖ కార్యాలయం వద్ద పెట్టి బతుకమ్మ చుట్టూ చప్పట్లు చరుస్తూ,కోలాటం ఆడుతూ తెలంగాణ సాంప్రదాయ పాటలు పాడుతూ మహిళలు సామూహికంగా చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. “గౌరమ్మ గౌరమ్మ ఉయ్యాలో.. బంగారు గౌరమ్మ ఉయ్యాలో” అంటూ వారు పాడిన పాటలతో డివిజన్ ప్రాంతమంతా మార్మోగింది. ఈ వేడుకలు డివిజన్‌లోని మహిళల మధ్య పరస్పర సంతోషాన్ని, ఐక్యతను పెంపొందించాయన్నారు. సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించేలా ఈ వేడుకలు అద్భుతంగా సాగాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సాంప్రదాయబద్ధంగా బతుకమ్మలను సమీపంలోని జలవనరుల వద్దకు తీసుకెళ్లి నీటిలో నిమజ్జనం చేశారు. ఐదవ రోజు అట్ల బతుకమ్మ సంబరాలు ఖమ్మం 15వ డివిజన్‌లో ఎంతో ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, పోతురాజు వెంకటేశ్వర్లు, పగడాల శ్రీను, పర్వత సైదులు, మాకనబోయిన నాగేశ్వరరావు, భూమా జాను, తుపాకుల శ్రీకాంత్, కోటేశ్వరరావు, నాగరాజు, షేక్. ఫకీర్, చింతకాయల లక్ష్మినారాయణ, పగడాల వెంకటేశ్వర్లు, అమరారపు ఉపెందర్, చింతకాయల హనుమంతరావు, నాగటి నరేష్, దంతాల శ్రీకాంత్, పగడాల చంద్రశేఖర్,అమరారపు వెంకటమ్మ, లక్క రేణుకా, దంతాల రాధ,త్రీవేణీ, మాకనబోయిన పార్వతి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చలికాలంలోనూ ఎండ తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా వైద్యా, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు

**ఖమ్మం, అక్టోబర్ 15(మనం న్యూస్) :** చలికాలం ప్రారంభమైనప్పటికీ పగటిపూట ఎండ తీవ్రత వల్ల ప్రజలు ఆరోగ్య సమస్యలకు గురయ్యే అవకాశం ఉందని, ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని ఖమ్మం జిల్లా వైద్యా, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు సూచించారు. ఉదయం, సాయంత్రం చల్లని వాతావరణం ఉన్నప్పటికీ మధ్యాహ్నం సమయంలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున వాతావరణ పరిస్థితులను బట్టి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

**ఎండ తీవ్రతతో కలిగే ఆరోగ్య సమస్యలు:** ముఖ్యంగా, ఎండలో ఎక్కువసేపు పనిచేయడం లేదా తిరగడం వల్ల శరీరంలో నీటి శాతం తగ్గడం, అధిక దాహం, నీరసం, తలనొప్పి, తల తిరగడం, కండరాల నొప్పులు వంటి సమస్యలు తలెత్తవచ్చని తెలిపారు. తీవ్రమైన సందర్భాల్లో వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే కార్మికులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు:-**



రోజంతా తగినంత నీరు తాగాలి. దాహం వేయకపోయినా కొద్ది కొద్దిగా నీరు తాగుతూ ఉండాలి. మధ్యాహ్నం సమయంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు అత్యవసరం కాని బయట పనులను తగ్గించుకోవాలి- బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ ఉపయోగించాలి. వీలైనంత వరకు తేలికపాటి, వదులుగా ఉండే లేత రంగు దుస్తులు ధరించాలి, ఎక్కువసేపు ఎండలో పనిచేసే వారు తరచుగా నీడలో విశ్రాంతి తీసుకోవాలి, శరీరంలో నీటి లోపం ఏర్పడం వల్ల సోడియం లెవెల్స్ పడిపోయి పోవడం జరుగుతుంది, కావున మంచినీళ్లు ఎక్కువగా తీసుకోవాలని, తగిన ద్రవ పదార్థాలు తీసుకోవాలని,అవసరమైన సందర్భాల్లో వైద్యుల సూచనల మేరకు ఓఆర్ఎస్ ద్రావణం ఉపయోగించాలని సూచించారు. చిన్నపిల్లలు, వృద్ధులను ఎక్కువసేపు ఎండలో ఉంచకూడదు. నిలిపి ఉంచిన వాహనాల్లో పిల్లలను ఒంటరిగా వదిలి కూడదు అని, తల తిరగడం, అధిక నీరసం, వికారం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే చల్లని నీడ ఉన్న ప్రదేశానికి వెళ్లి విశ్రాంతి తీసుకోవాలి అని పేర్కొన్నారు.వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే తక్షణ వైద్య సహాయం పొందాలి అని,శరీర ఉష్ణోగ్రత బాగా పెరగడం, గందరగోళం, స్పృహ కోల్పోవడం, మూర్ఛ వంటి లక్షణాలు వడదెబ్బకు సంకేతాలు కావచ్చని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా అత్యవసర వైద్య సహాయం పొందాలి అని బాధితుడిని చల్లని ప్రదేశానికి తరలించి, శరీరాన్ని చల్లబరిచే చర్యలు చేపట్టాలి. స్పృహ లేని వ్యక్తికి నోటిద్వారా నీరు లేదా ఇతర ద్రవాలు ఇవ్వకూడదు అని,ప్రజలు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ, ఆరోగ్య పరిరక్షణకు తగిన జాగ్రత్తలు పాటించాలని, ఏవైనా తీవ్రమైన లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని జిల్లా వైద్యా మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. రామారావు సూచించారు.

## ఏడు సన్న ధాన్యం రకాల గుర్తింపు, ధృవీకరణకు ప్రత్యేక చర్యలు

### జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య

**ఖమ్మం, అక్టోబర్ 15(మనం న్యూస్) :** వానాకాలం 2026-27 ధాన్యం కొనుగోలు సీజన్ అక్టోబర్ 2026 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ఏడు గుర్తింపు పొందిన సన్న ధాన్యం రకాలను ప్రోత్సహిస్తూ, ఆయా రకాలను సాగు చేసిన రైతులకు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందించనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖాధికారి ధనసరి పుల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన బోనస్ సక్రమంగా అందేలా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గుర్తింపు పొందిన సన్న ధాన్యం రకాల గుర్తింపు, ధృవీకరణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. కొనుగోలు సమయంలో ధాన్యం రకాన్ని సక్రమంగా గుర్తించి, అర్హులైన రైతులకు మాత్రమే బోనస్ ప్రయోజనం అందేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ మేరకు జిల్లాలోని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం రకాలను గుర్తించడంలో నైపుణ్యం కలిగిన కనీసం ఒక సిబ్బందిని నియమించేందుకు చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ ఆదేశించిందని, నియమితులయ్యే సిబ్బందికి వ్యవసాయంలో బి.ఎస్సీ లేదా డిప్లొమా విద్యార్హతతో ఉండేలా చూడనున్నామన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా ఈ విధుల్లో పాల్గొనే అర్హత కలిగిన సిబ్బందికి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పారితోషికం అందిస్తామన్నారు. అర్హత కలిగిన వ్యక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సంబంధిత మండల వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిలను సంప్రదించవచ్చన్నారు. నియమిత సిబ్బంది ధాన్యం కొనుగోలు సంస్థలకు సహకరిస్తూ, ప్రభుత్వం గుర్తించిన సన్న ధాన్యం రకాల గుర్తింపు, ధృవీకరణ ప్రక్రియలో భాగస్వాములవుతారని జిల్లా వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పోలీస్ సిబ్బందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు

### పోలీస్ కమిషనర్



**ఖమ్మం, అక్టోబర్ 15(మనం న్యూస్) :** విధి నిర్వహణలో నిరంతరం అప్రమత్తంగా ఉండే పోలీస్ సిబ్బంది కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ అగర్వాల్స్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో పోలీస్ సిబ్బందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు పోలీస్ హెడ్ క్వాటర్స్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. కంటి చూపు సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి, అవసరమైన వైద్య చికిత్స పొందడం ద్వారా ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పోలీస్ సిబ్బందికి కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించారని, కంటి చూపు సమస్యలు ఉన్నవారు వైద్యుల సూచనల మేరకు తదుపరి చికిత్స పొందాలని సూచించారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్యం, సంక్షేమం కోసం శాఖ తరఫున అవసరమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు రామానుజం, కుమారస్వామి, ఏఆర్ ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్, డాక్టర్ పాశం మహేష్, ఆర్ఐలు కామరాజు, సురేష్, శ్రీశైలం, సాంబశివరావు పాల్గొన్నారు.

## 34 వ డివిజన్‌లో దుర్గామాతకు ప్రత్యేక పూజలు

### అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన సుడా ఛైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్



**ఖమ్మం, అక్టోబర్ 15 (మనం న్యూస్) :** ఖమ్మం నగరంలోని 34వ డివిజన్‌లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహానికి ఖమ్మం సుడా ఛైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ అర్బన్ ప్రెసిడెంట్ దీపక్ చౌదరి, వన్ టౌన్ బ్లాక్ ఇన్‌చార్జ్ బాలగంగాధర్, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కురాకుల ను పరామర్శించిన బహుజనకులాల సమన్వయ నాయకులు



**ఖమ్మం, అక్టోబర్ 15 (మనం న్యూస్) :** అనారోగ్యానికి గురై తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాజీ డిసిసిబి ఛైర్మన్ కురాకుల నాగభూషణం ను మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుండాలకృష్ణ, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులుబొమ్మా రాజేశ్వర రావు, గౌడ సంఘం నాయకులు కత్తి నెహ్రూ లు పరామర్శించారు.ఈ సందర్భం గా కృష్ణ మాట్లాడుతూ నాగభూషణం త్వరితగతిన కోలుకోవాలని,ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.నాగ భూషణం కు దైర్యం చెప్పారు.

మనం



# పాలేరు

కూసుమంచి - నేలకొండపల్లి- ఖమ్మం రూరల్ - తిరుమలాయపాలెం

## పూల సోయగం.. సంప్రదాయాల సందడి

**న్యూ శ్లోక స్కూల్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు..**

**అమ్మవారి వేషధారణలో చిన్నారుల ప్రత్యేక ఆకర్షణ**



**ఖమ్మం రూరల్, అక్టోబర్ 15 (మనం న్యూస్) :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురం న్యూ శ్లోక స్కూల్‌లో వైభవంగా జరిగాయి. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థుల సందడి పాఠశాల ప్రాంగణానికి పండుగ కళను తీసుకొచ్చాయి. అమ్మవారి వివిధ అవతారాల్లో ముస్తాబైన చిన్నారులు చూపరులను ఆకట్టుకున్నారు. విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు పండుగల విశిష్టతను తెలియజేసే ఉద్దేశంతో వేడుకలను నిర్వహించారు. సంప్రదాయాల పరిరక్షణకు విద్యార్థి దశ నుంచే ప్రాధాన్యమివ్వాలనే సందేశాన్ని ఈ వేడుకలు చాటిచెప్పాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సాధన్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారు లకు ఇచ్చిన హామీని అమలు చేయాలి. మందడి. తిమ్మిడి



**తిరుమలాయపాలెం అక్టోబర్ 15 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారులను గుర్తించేందుకు తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం జీవో 679 ప్రకటించిన సందర్భంగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ చేపడు తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని తెలంగాణ ఉద్యమకారు లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గురువారం తిరుమలయపాలెం మండల కేంద్రంలో పత్రిక సమావేశంలో ఖమ్మం జిల్లా టీజేఏసీ చైర్మన్ మందడి ఇజ్రాయిల్. మాస్ లైన్ నాయకులు తిమ్మిడి హనుమంతరావు పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన ఉద్యమకారులు ప్రభుత్వం సూచించిన విధానంలో ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకుని, తమ వివరాలను నమోదు చేసుకోవాలని వారు కోరారు. అర్హులైన ఉద్యమకారులందరూ దరఖాస్తు ప్రక్రియపై అవగాహన పెంచుకుని, అవసరమైన వివరాలు, పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఉద్యమకారుడికి 25 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని. 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలి. ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించాలి. ఉద్యమకారులకు ఎకరం భూమి ఇవ్వాలి. ప్రతి ఉద్యమకారుడికి హెల్త్ కార్డులు మంజూరు చేయాలి. ప్రతి ఉద్యమకారుడికి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలి కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు అచ్యుతరావు. బానోతు రమేష్. బాజా సత్యనారాయణ, ఫసలాది దర్గయ్య, గుంటి పుల్లయ్య, సోమనపల్లి వెంకటేశ్వర్లు మందుల రాజేంద్రప్రసాద్, కొత్తపల్లి సరిత, మిట్ట కోల శ్రీనివాస్, గోకినపల్లి నరేష్, సొంటి కృష్ణ, బొడ్డు ఆనందరావు, మల్లారం శ్రీధర్, ఆలేటి రాములు, పోలబోయిన వీరబాబు, ఆలేటి రంగయ్య, మల్లారం శ్రీధర్, బొడ్డు ఉపేందర్, అనబత్తుల కృష్ణ, సలీం. ఎస్కే డాన్. తదితరులు పాల్గొన్నారు



## పీహెచ్‌సీలో విద్యుత్ వృథా.. ఎల్‌నినో వేళా నిర్లక్ష్యమేనా..?

**రోగులు లేని సమయంలోనూ విద్యుత్ పరికరాల వినియోగం..**

**సోషల్ మీడియాలో కథనాలు వస్తున్నా స్పందన కరువు**

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 15 (మనం న్యూస్) :** విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పించాల్సిన ప్రభుత్వ వైద్య కేంద్రంలోనే విద్యుత్ వృథా జరుగుతోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఖమ్మం రూరల్ మండలం యం.వి. వెంకటాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులు లేని సమయంలోనూ ఫ్యాన్లు, ఇతర






విద్యుత్ పరికరాలు పనిచేస్తున్నాయన్న ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. ఓవైపు ఎల్‌నినో ప్రభావం, ఎండల తీవ్రత, పెరుగుతున్న విద్యుత్ అవసరాల నేపథ్యంలో పొదుపు చర్యలపై చర్చ జరుగుతుండగా.. మరోవైపు ప్రభుత్వ వైద్య కేంద్రంలో విద్యుత్ వినియోగంపై పర్యవేక్షణ కొరవడిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితిపై సోషల్ మీడియాలో కథనాలు ప్రచారమవుతున్నా సంబంధిత అధికారుల నుంచి స్పందన లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, విద్యుత్ వినియోగంపై పర్యవేక్షణ పెంచి వృథాను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రోడ్ల విస్తరణ చేసినా.. డ్రైనేజీలకు అడ్డంకులేనా

**పల్లెగూడెం-మంగళగూడెం రహదారిపై సైడ్ డ్రైనేజీలకు ఆటంకాలు..**

**భవిష్యత్తులో ముంపు ముప్పు**

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 15(మనం న్యూస్) :** గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల విస్తరణ, సైడ్ డ్రైనేజీల నిర్మాణం, విద్యుత్ స్తంభాల మార్పు కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల లక్ష్యం నెరవేరుతోందా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. టెండర్ ద్వారా పనులు చేపట్టిన సంస్థ డ్రైనేజీల నిర్మాణం పూర్తిచేసినప్పటికీ, ఆ తర్వాత వాటిపై కొంతమేర కప్పి ప్రహరీలు నిర్మించడం, వాహనాల పార్కింగ్‌కు వినియోగించడం వంటి పరిణామాలు కనిపిస్తున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్ననే ఆరోపణలు డ్రైనేజీల



నిర్మాణం పూర్తయిన కొద్దికాలానికే అవి కనిపించకుండా మారితే వర్షపు నీరు సాఫీగా వెళ్లేదెలా అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇళ్ల ముందు వాహనాల పార్కింగ్ కోసం కాల్వలపై నిర్మాణాలు చేపడితే నీటి ప్రవాహానికి ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉంది. భవిష్యత్తులో ఇళ్ల సంఖ్య పెరిగి వర్షపు నీటి ప్రవాహం అధికమైనప్పుడు నీరు రోడ్లపైకి చేరకుండా ఎలా నివారించాలన్నది కీలకంగా మారింది. అంతేకాకుండా, కాల్వల్లో పూడిక పేరుకుపోయినా,చేదు వ్యర్థాలు మరమ్మతులు అవసరమైనా వాటిని శుభ్రం చేయడం గ్రామపంచాయతీకి కష్టతరంగా మారే అవకాశం ఉంది. ప్రభుత్వ నిధులతో నిర్మించిన డ్రైనేజీలు ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. టెండర్ నిబంధనల ప్రకారం కాల్వల నిర్మాణం, వాటి వెడల్పు, నిర్వహణ బాధ్యతలపై స్పష్టత ఇవ్వాలి. భవిష్యత్తులో వర్షపు నీరు రోడ్లపైకి చేరకుండా, ఇళ్లలోకి వరద నీరు ప్రవేశించకుండా సైడ్ డ్రైనేజీలను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలి. కాల్వలపై నిర్మాణాల వల్ల నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## కర్నాటి కృష్ణయ్య 28వ వర్ధంతి సభను జయప్రదం చేయాలి

**కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ పిలుపు**

**నేలకొండపల్లి, అక్టోబర్ 15 (మనం న్యూస్) :** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, పేద ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన కామ్రేడ్ కార్నాటి కృష్ణయ్య 28వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ నెల 17వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు నేలకొండపల్లిలోని కార్నాటి కృష్ణయ్య స్థూపం వద్ద వర్ధంతి సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కర్నాటి కృష్ణయ్య భూమి, భుక్తి, విముక్తి కోసం సాగించిన పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కర్నాటి భాను ప్రసాద్ పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. వర్ధంతి సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ వర్ధంతి సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి పోటు ప్రసాద్, సీపీఐ ఎంఎల్ (మాస్‌లైన్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా, సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి దండి సురేష్ తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, కనకబండి సీతారాములు పాల్గొన్నారు.



# సేవా కార్యక్రమాలతో నరేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

### తిరుమలాయపాలెంలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ.. రోగులకు పండ్ల పంపిణీ.... మెగా రక్తదాన శిబిరం...





**తిరుమలాయపాలెం, అక్టోబర్ 15 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడ్ గ్రామంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ శ్రేణులు, ఆయన అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. భారీ మోటార్ సైకిల్ ర్యాలీతో తమ అభిమానాన్ని చాటుకోవడంతో పాటు, తిరుమలాయపాలెం వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. నరేష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొని బైక్ ర్యాలీ నిర్వహించారు. నాయకుడిపై తమకున్న అభిమానాన్ని నినాదాలు, ర్యాలీ ద్వారా వ్యక్తం చేశారు. అనంతరం ఆసుపత్రికి చేరుకొని రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటూ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ.."జన్మదిన వేడుకలు కేవలం సంబరాలకే పరిమితం కాకుండా, నలుగురికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో నిర్వహించడమే నిజమైన ఆనందం. ప్రజల మధ్య ఉంటూ, ప్రజల కోసం పనిచేసే నాయకులకు ప్రజల ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయి" అని పేర్కొన్నారు.

**రక్తదానంతో ప్రాణదానం.... సేవే లక్ష్యంగా ముందడుగు!**

జన్మదిన వేడుకల్లో భాగంగా శుభలేఖలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చని, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. "రక్తదానం ఒకరి జీవితంలో వెలుగులు నింపే మహత్తరమైన దానం. మనం చేసే చిన్న సహాయం మరొకరికి పునర్జన్మను ప్రసాదించవచ్చు" అనే సందేశంతో సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యమిచ్చారు. నాయకుడి జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ర్యాలీ, రోగులకు పండ్ల పంపిణీ, రక్తదాన శిబిరం వంటి కార్యక్రమాలు అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపాయి. ఆడంబరాలకు మాత్రమే పరిమితం కాకుండా, సేవా కార్యక్రమాల ద్వారా జన్మదిన వేడుకలకు సార్థకత చేకూర్చడం అభినందనీయమనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ సంగబత్తుల స్వాతి సుమన్ రెడ్డి ఉపసర్పంచ్ ఖనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్ నాయక్ సర్పంచులు మోర అనిల్ రెడ్డి వనవాసం నరేందర్ రెడ్డి గుమ్మడి దేవభిక్షం నందిపాటి మల్లికార్జున్ అన్నెపర్తి రవి గండు చంద్రయ్య మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ ఉన్నం రాజశేఖర్ కట్కూరి శ్రీనివాస్ రెడ్డి కొప్పుల రామ్ రెడ్డి ఒక్క మొక్క పాటి నాగేశ్వరరావు గుడిపూడి వీరభద్రం మోరపాక నాగయ్య ఓరా వెంకటేశ్వర్లు మెట్టు అనిల్ కుమార్ గుగులోత్ బద్రునాయక్ షేక్ షకీల్ పాషా నల్లబెల్లి లింగయ్య గోళ్ళ లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# హెపటైటిస్ వ్యాధుల నివారణకు ప్రత్యేక ప్రణాళికలు!

### తిరుమలాయపాలెం వైద్య విధాన పరిషత్‌ను సందర్శించిన ఎన్‌వీహెచ్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ తిరుపతి ఆసుపత్రిలో వసతుల పరిశీలన.. భవిష్యత్తు కార్యాచరణపై దృష్టి



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 15 (మనం న్యూస్) :** ప్రజారోగ్య పరిరక్షణకు పెద్దపీట వేస్తూ హెపటైటిస్-బి, హెపటైటిస్-సి వ్యాధుల నివారణ, ముందస్తు గుర్తింపు, చికిత్సా సేవల బలోపేతానికి అవసరమైన చర్యలపై వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఇందులో భాగంగా ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం వైద్య విధాన పరిషత్ ను ఎన్‌వీహెచ్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ తిరుపతి సందర్శించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సదుపాయాలపై ఆయన ఆరా తీశారు.

**వ్యాధుల నియంత్రణకు సమగ్ర కార్యాచరణ!**

హెపటైటిస్-బి, హెపటైటిస్-సి వ్యాధులు కాలేయ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉండటంతో, వాటిని ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స అందించడం అత్యంత కీలకం. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో ఈ వ్యాధుల నివారణకు వైద్య విధాన పరిషత్ స్థాయిలో చేపట్టాల్సిన చర్యలు, వైద్య సేవలను మరింత సమర్థంగా అందించేందుకు అవసరమైన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించడం, అవసరమైన వైద్య పరీక్షలను అందుబాటులోకి తీసుకురావడం, వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి సకాలంలో చికిత్స అందేలా చూడటం వంటి అంశాలు ప్రజారోగ్య పరిరక్షణలో కీలకంగా మారనున్నాయి. వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు, నిరంతర పర్యవేక్షణ, ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంది.

**వైద్య సేవలు.. వసతులపై ప్రత్యేక పరిశీలన**

తిరుమలాయపాలెం వైద్య విధాన పరిషత్‌లో రోగులకు అందుతున్న సేవలు, ఆసుపత్రిలోని వసతులను పరిశీలించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచే అంశాలకు ప్రాధాన్యం లభించింది. హెపటైటిస్ వ్యాధుల నియంత్రణలో భాగంగా భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ సందర్శన ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రభుత్వ వైద్య సేవలపై ఆధారపడే పేద, మధ్యతరగతి ప్రజలకు సకాలంలో వైద్యం అందించడం, వ్యాధుల పట్ల నిర్లక్ష్యాన్ని నివారించడం, అవసరమైన వైద్య సదుపాయాలను బలోపేతం చేయడం ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు మరింత కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వైద్య అధికారులు ఎన్‌వీహెచ్‌సీపీ సీనియర్ కన్సల్టెంట్లు డాక్టర్ దిలీప్ ఫన్, సుస్మిత్‌తో పాటు, ఎం.ఓ.హెచ్.ఎఫ్.డబ్ల్యూ, గోయల్, న్యూఢిల్లీకి చెందిన ప్రతినిధులు, తిరుమలాయపాలెం వైద్య విధాన పరిషత్‌కు చెందిన బి. శ్రీనివాసరావు, ఇన్చార్జి సూపర్డెంట్ నర్సింగ్ ఆఫీసర్ ఇందిరా, ఎస్సార్ ల్యాబ్ టెక్నీషియన్ వీరయ్య, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. వ్యాధి నిర్ధారణతో పాటు నివారణకు ప్రాధాన్యం, గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు, హెపటైటిస్ నియంత్రణ దిశగా సమన్వయంతో కూడిన కార్యాచరణే ఈ సందర్శనలో ప్రధాన అంశాలుగా నిలిచాయి.



మనం



# పాలేరు

కూసుమంచి - నేలకొండపల్లి- ఖమ్మం రూరల్ - తిరుమలాయపాలెం

## పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్



**తిరుమలాయపాలెం ఆగస్టు 15 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివా సరెడ్డి ఆత్మీయుడు, వీరాబి. మాని, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివ రామకృష్ణ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ... శుక్రవారం ఉదయం 10:00 గంటలకు తిరుమలాయపాలెం మండల కేంద్రం లో చావా శివరామకృష్ణ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ యూత్ యూత్ అధ్యక్షులు దూది మెట్ల వెంకట్ తెలిపారు మండలంలోని కాంగ్రెస్ అభిమానులు యువజన కార్యకర్తలు సర్పం చులు మాజీ సర్పంచులు కాంగ్రెస్ కార్యకర్తలు శివన్న అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ తెలిపారు

## నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తుల ఆహ్వానం..

### జిల్లా ఉపాధి కల్పన అధికారిణి మాధవి

**ఖమ్మం, అక్టోబర్ 15 (మనం న్యూస్):** జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఉపాధి అవకాశాలను పొందేందుకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిసి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా అందించే ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ ద్వారా ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలు, వృత్తిపరమైన పరిజ్ఞానం పెంపొందించుకుని ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు పొందవచ్చని పేర్కొన్నారు. ఆటోమోటివ్ సర్వీస్ అడ్వైజర్ లో 30 ఖాళీలన్నట్లు, స్త్రీ, పురుషులు అర్హులని, ఏదైనా డిగ్రీ / బీటెక్ / బిఈ / డిప్లొమా / ఇంటర్ ఉత్తీర్ణత పొందిన వారు, 19 నుండి 28 సంవత్సరాలు వుండాలని తెలిపారు. ఆటోమోటివ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ లోనూ 30 ఖాళీలున్నట్లు, స్త్రీ, పురుషులు అర్హులని, ఏదైనా డిగ్రీ / బీటెక్ / బిఈ/ డిప్లొమా / ఇంటర్ ఉత్తీర్ణత పొందిన, 19 నుండి 28 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలన్నారు. పై ఖాళీలతో పాటు, ఆటోమోటివ్ స్పేర్స్ పిక్కర్ లో 15 ఖాళీలు ఉన్నట్లు , ఐటీఐ లేదా ఇంటర్ పాస్ అయిన వారు, టెలి కాలర్ ఎగ్జిక్యూటివ్స్ లో 15 ఖాళీలు ఉన్నట్లు, ఇంటర్ లేదా డిగ్రీ పాస్ అయిన వారు, యాక్సెసరీస్ ఎగ్జిక్యూటివ్స్ లో 10 ఖాళీలు ఉన్నట్లు, ఎస్ఎస్ సి లేదా ఐటీఐ పాస్ అయిన వారు అర్హులని, ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 15,000 నుండి రూ. 18,000 వరకు వేతనం అందుతుందని, శిక్షణా సమయంలో ఉచిత శిక్షణ, ఉచిత భోజనం, వసతి కల్పించబడతాయని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు కోర్సు వివరాలు, అర్హతలు, శిక్షణ వ్యవధి మరియు నమూనా ప్రక్రియల కోసం తమ ధృవీకరణ పత్రాలతో ఈ నెల 17 న (శనివారం) వివిసి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, ముస్తాఫానగర్, ఖమ్మం నందు నేరుగా హాజరుకావాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి అన్నారు. యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, ఇతర వివరాల కోసం హెచ్‌ఆర్ ఫోన్ నంబర్లు 7729992061, 926260743 ను సంప్రదించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం



# వైరా

వైరా - కారేపల్లి - కొణిజర్ల - ఏన్కూరు - జూలూరుపాడు

## భూ వివాదాల పరిష్కారమే లక్ష్యంగా రీ-సర్వే

### - రైతుల సమక్షంలోనే భూముల కొలతలు చేపట్టాలి : అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి



**వైరా, అక్టోబర్ 15 (మనం న్యూస్):** భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రభుత్వం చేపట్టిన భూ రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం వైరా మండలం మేడిపడ రెవెన్యూ గ్రామంలో నిర్వహిస్తున్న భూ రీ-సర్వే పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూ హక్కుదారుల సమక్షంలోనే సర్వే ప్రక్రియను నిర్వహించాలని, రైతుల హక్కులకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.సర్వే సమయంలో సంబంధిత భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రెవెన్యూ రికార్డుల ఆధారంగా కొలతలు చేపట్టాలని స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి అపోహలకు గురికాకుండా, అధికారులు అందించే సమాచారాన్ని తెలుసుకొని రీ-సర్వే ప్రక్రియకు సహకరించాలని కోరారు.సర్వే పూర్తయిన అనంతరం గ్రామాల్లో భూ వివరాలను ప్రకటించాలని, వాటిని గ్రామ పంచాయతీ, తహసీల్దార్ కార్యాలయాల నోటీసు బోర్డులపై ప్రదర్శించాలని సూచించారు. అభ్యంతరాల స్వీకరణకు తగిన గడువు ఇచ్చి, వాటిని పరిశీలించి పరిష్కరించిన తర్వాతే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. రీ-సర్వే ప్రక్రియ పూర్తయితే భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయంగా తగ్గడంతో పాటు రైతులకు భూములపై మరింత భద్రత కలుగుతుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైరా తహసీల్దార్ సురేష్, సంబంధిత అధికారులు, రైతులు, భూ యజమానులు పాల్గొన్నారు.

## దసరా జాతరలో జాగ్రత్తలు పాటించాలి



**కారేపల్లి, అక్టోబర్15(మనం న్యూస్):** దసరా సం దర్భంగా జరిగే కోటమైసమ్మ జాతరలో జాగ్రత్తల ను పాటించాలని,పిల్లల భద్రత విష యంలో తల్లి దండ్రులు అప్రమత్తంగా ఉండాలని సింగరేణి మ ండల కాంగ్రెస్ నాయకులు గుడిపూ డి తిరుమల రావు కోరారు.ఈ నెల 20వ తేదీ ను ంచి ఐదు రోజుల పాటు జరగనున్న కోట మైసమ్మ జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవ కాశం ఉన్నందున,చిన్నారుల భద్రత విషయంలో తల్లిదండ్రులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అన్నారు.జాతరలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే సందర్భంలో పిల్లలను ఒంటరిగా వదలకుండా, ఎల్లప్పుడూ తమ వెంటనే ఉంచుకోవాలని సూచిం చారు.చిన్నారుల జేబులో లేదా చేతికి తల్లిదండ్రుల పేరు,మొబైల్ నెంబర్ తో కూడిన గుర్తిం పు వివరాలు ఉం చాలని తెలిపారు.రద్దీలో పిల్లలు తప్పిపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసు కోవాలని కోరారు. అలాగే జాతరకు వచ్చే భక్తులు తొందరపాటు, తోపులాటలకు తావివ్వకు ండా ప్రశాంతంగా ఉండి అమ్మవారిని దర్శించుకోవాలని వృద్ధులు, మహిళలు,చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.పిల్లలు తప్పిపోయినట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు లేదా జాతర నిర్వాహకులకు సమాచారం అందించాలని కోరారు.

## లైసెన్స్ లేని వ్యాపారులపై చట్టపరమైన చర్యలు



**కారేపల్లి,అక్టోబర్ 15(మనం న్యూస్):** లైసెన్స్ లేని వ్యాపారులపై దాడులు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుం టామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం ఏ అలీమ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.ఇల్లందు మా ర్కెటింగ్ పరిధిలో సింగరేణి మండలం వస్తుందని సింగరేణి మండల పత్తి, ధాన్యం, మొక్కజొన్న,మిర్చి వంటి పంట ఉత్ప త్తు లను కొనుగోలుకు తప్పనిసరిగా వ్యాపారులు లైసెన్స్ తీసు కోవాలని సూచించారు.వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చే యదలిచిన వ్యాపారులు,మార్కెట్ కమిటీ నుండి లైసెన్స్ పొందిన తర్వాతనే ఉత్పత్తుల కొను గోలు,నిల్వలు చేసుకోవాలని తెలిపారు.లైసెన్స్ లేకుండా పంట ఉత్పత్తులు కొనుగోలు చేసే వ్యాపారులపై తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులు, పశువుల మార్కెట్ల చట్టం1966 ప్రకారం శిక్షార్హులన్నారు.లైసెన్స్ కోసం మార్కెట్ కమిటీ కార్యదర్శి సంప్రదించాలని కోరారు.

# సాగునీటి కష్టాలు తప్పవు...

### - రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ



**కొణిజర్ల,అక్టోబర్15(మనం న్యూస్):** ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం తగ్గి రానున్న రోజుల్లో వ్యవసాయ పంటలకు సాగునీటి కష్టాలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. గురువారం తనికెళ్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సభ్యత్వ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా పశ్య పద్మ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే కరువు పరిస్థితులు నెలకొన్నాయని, నీటి కొరతతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బోర్లకు విద్యుత్ కోతలు కూడా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే కరువు నివారణ చర్యలకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో పంటల బీమా పథకం లేకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, రైతు బీమా పథకాన్ని సంపూర్ణంగా కొనసాగించాలని కోరారు. రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేయాలని, రూ.2 లక్షలకు పైబడిన పంట రుణాల మాఫీని కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఖమ్మం జిల్లాకు సాగు, తాగునీరు అందించేందుకు సీతారామ ప్రాజెక్టు కీలకమని పేర్కొన్న ఆమె, ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేసి గోదావరి జలాలను పాలేరు చెరువుకు అనుసంధానం చేయాలని కోరారు. ఈ డిమాండ్ సాధించే వరకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామగ్రామాన రైతులను చైతన్యపరిచి ఉద్యమాలు చేపడతామని తెలిపారు.ప్రస్తుతం రబీ పంటల సాగులో ప్రభుత్వం సూచించే పంటలనే రైతులు ఎంపిక చేసుకుని, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని సాగు చేయాలని సూచించారు. కరువు పరిస్థితుల్లో రైతులకు అవసరమైన నిత్యావసర సరుకులను ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని రైతుల వ్యవసాయ పనులకు ఉపయోగపడేలా అమలు చేయాలని కోరారు.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, సీపీఐ మండల కార్యదర్శి గడల భాస్కర్‌రావు, రైతు సంఘం జిల్లా నాయకులు పీవీ రావు, మండల సహాయ కార్యదర్శి మునిగ కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ గలల సీతారామయ్య, రైతు సంఘం మండల అధ్యక్షుడు దేరంగుల లక్ష్మయ్య, సీపీఐ నాయకులు యాస వెంకటేశ్వర్లు, గోపాలరావు, వెంపటి నరసరావు, అడప కృష్ణయ్య, తుప్పతి వెంకన్న, దేరంగుల ఎంకన్న, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ సభ మహాసభలను జయప్రదం చేయండి



**వైరా, అక్టోబర్ 15 (మనం న్యూస్):** నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండలో జరగనున్న అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని, నవంబర్ 15న జరిగే భారీ బహిరంగ సభకు తరలిరావాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ రైతులకు పిలుపునిచ్చారు.గురువారం వైరా మండలంలోని వల్లాపురం గ్రామంలో జాతీయ మహాసభల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ మన్నెం హనుమంతరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) నాయకులు తూము సుధాకర్, బాజోజి రమణ, తాళ్లూరి హనుమంతరావు, యనమద్ది రామకృష్ణ, గుత్త రాఘవులు, యర్రగాని వీరయ్య పాల్గొన్నారు.

# ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం సేవలు అభినందనీయం

### - తొలిదశలోనే గుర్తిస్తే మహమ్మారిని రూపుమాపవచ్చు: డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**కామేపల్లి, అక్టోబర్ 15, (మనం న్యూస్):** ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి గ్రామీణ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం ఎంతో అభినందనీయమని, ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన పెంచుకుని అప్రమత్తంగా ఉండాలని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపు నిచ్చారు. ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పండితాపురం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో గురువారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిబిర నిర్వాహకులు గుదూరు సత్యనారాయణ, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పాక్స్) అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావుతో కలిసి ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అయితే, ముందస్తుగా జాగరూకత వహించి వ్యాధిని ప్రాథమిక స్థాయిలోనే గుర్తిస్తే సరైన చికిత్స ద్వారా క్యాన్సర్‌ను పూర్తిగా రూపుమాపవచ్చని పేర్కొన్నారు.

**- వైద్యం పేరిట దోపిడీపై ఆవేదన:**

నేటి కాలంలో సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఆసుపత్రులకు వెళ్లాలంటేనే భయపడే దుస్థితి దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏ చిన్న అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లినా అవసరం లేకపోయినా రకరకాల పరీక్షలు రాస్తూ, వ్యాపార ధోరణితో వ్యవహ రిస్తున్న కొందరు వైద్యుల తీరు వల్ల పేద ప్రజలు అసలైన పరీక్షలు కూడా చేయించుకోలేని దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ విషయమై ప్రభుత్వం, సంబంధిత శాఖాధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పూర్వకాలంలో గుండెపోటు, క్యాన్సర్ వంటి తీవ్రమైన అనారోగ్యాలు ఎక్కడో ఒకరికి అరుదుగా వచ్చేవి అని, కానీ నేటి రోజుల్లో అకస్మాత్తుగా ఇటువంటి వ్యాధుల బారిన పడి అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని వాపోయారు. అందుకే ప్రతీ ఒక్కరూ క్రమం తప్పకుండా ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**- ఆన్-ది-స్పాట్ ఫలితాలపై ప్రజల హర్షం:**

ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో అత్యాధునిక పరికరాలతో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, వెంట వెంటనే ఆన్-ది-స్పాట్ ఫలితాలను వెల్లడించడం పట్ల గ్రామస్తులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు.గ్రామ సర్పంచ్ అనురాధ, మాజీ సర్పంచ్ మూడు కృష్ణప్రసాద్, మాజీ ఎంపీటీసీ అనురాధ, ఉప సర్పంచ్ మల్లికార్జునరావు, నాయకులు వెంకటయ్య,అప్పారావు,ప్రసాదలతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, వైద్య సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారులు ఆఫీసులకే పరిమితమైతే కుదరదు

**– ప్రజా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలి**
**– మున్సిపల్ ఛైర్‌పర్సన్ సామినేని సుజాత**






**మధిర, అక్టోబర్ 15 (మనం న్యూస్):**అధికారులు కార్యాలయాలకే పరిమితమైతే ప్రజా సమస్యలు కాగితాలకే పరిమితమవుతాయి. క్షేత్రస్థాయిలో అడుగుపెట్టి మూలాలను గుర్తిస్తేనే ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది అని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత స్పష్టం చేశారు.పట్టణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని ఆమె హెచ్చరించారు.గురువారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో ఆమె పర్యటన చేపట్టారు.ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ శామ్యూల్ పాల్, వైస్ చైర్మన్ కోన ధని కుమార్, ఆ వార్డు కౌన్సిలర్ యన్నం శెట్టి అప్పారావు తో పాటు వివిధ శాఖల కీలక అధికారులను వెంటబెట్టుకుని ఆమె వార్డులోని ప్రతి సందు,ప్రతీ గల్లీని కాలినడకన కలయతిరుగుతూ స్థానిక పరిస్థితులను,ఇబ్బందికర అంశాలను స్వయంగా పరిశీలించారు. ఎక్కడెక్కడ ఏసమస్య పేరుకుపోయింది? ప్రజలు ఏయే ఇబ్బందులతో సత మతమవుతున్నారు? అనే వివరాలను కౌన్సిలర్‌ను, స్థాని కులను అడిగి తెలుసుకున్నా రు. ఈ సందర్భంగా వార్డులో నెలకొన్న తాగునీ రు, వీధి దీపాలు మరి యు పారిశుద్ధ్యం వంటి వివిధ సమస్యలపై ఆ మె అధికారులతో మాట్లాడారు.ప్రజాక్షేత్రంలో పర్యటించి ఈ సమస్య ల ను మూలాల నుంచి గుర్తించాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని తేల్చిచెప్పిన ఆమె... పేరుకుపో యిన ఈ సమస్యలన్నింటినీ వెం టనే పరిష్కరించాలని ఆదేశించా రు.అలాగే, వార్డులో దెబ్బతిని పాడైపోయి న రోడ్ల దుస్థితిపై ఆమె స్పందిస్తూ.. ఆ రోడ్ల సమస్యను త్వరలోనే శా శ్వతంగా పరిష్కరిస్తామని అన్నారు. కౌన్సిలర్ రమణ నాయక్,వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ప్రజల్లో మార్పు తేవడమే జనసేన పార్టీ ధ్యేయం

**– జనసేన బీసీలకు న్యాయం చేస్తుంది**
**– ఎమ్మెల్సీ అభ్యర్థి గడల శ్రీనివాస్ గెలుపే లక్ష్యం**
**– మీడియా సమావేశంలో నల్ల సురేష్ రెడ్డి**




**మధిర, అక్టోబర్ 15(మనం న్యూస్):**మధిర ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జన సేనపార్టీ మధిర నియోజకవర్గ పి ఓ సి మెంబర్ పార్టీ డేవిడ్ అధ్యక్షత గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్ల సురేష్ రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తెలంగాణలో రాబోయే కాలంలో జనసేన పార్టీ బలంగా ఉంటుందని డబ్బుకు దాసోహం కాదని జనసేన పార్టీ ప్రజల పార్టీ అని చెప్పి ఆయన అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఏ పార్టీ చేయనిది జనసేన పార్టీ చేసిందని ముఖ్యంగా బీసీలకు న్యాయం చేస్తుందని ఖమ్మం నల్గొండ వరంగల్ జనసేన పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గడల శ్రీనివాస్ గెలుపే దిశగా పయనిస్తా మని నియోజకవర్గంలో ప్రతి మండలానికి బిఎల్వోలు ఉన్నారని కాంక్షిస్తూ తెలంగాణలో జనసేన బలంగా ఉంటుందని ఆయన సందర్భంగా వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని టిఆర్ఎస్ తీసుకొచ్చిందని బీసీలకు తగిన న్యాయం చేయలేదని ఆయన తెలియజేశారు.ఈ మీడియా సమావేశంలో పగడాల పవన్ కుమార్, తోట దీపకళ, రమేష్, కుమార్, సజ్జనపు భరత్, పూచ్చ నాగబాబు పాల్గొన్నారు.

# దుర్గాదేవి మండపం వద్ద సామూహిక కుంకుమార్చన





**ఎర్రుపాలెం,అక్టోబర్ 15(మనం న్యూస్):** మండల పరిధిలోని జమలాపురం గ్రామం లోని పాతూరు పాలకేంద్రం వద్ద దసరా సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద బుధవారం దుర్గాదేవి త్రిశూల్ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు ఉప్పల విజయ దేవశర్మ ఘనంగా నిర్వహించారు. కమిటీ సభ్యులు దుర్గాదేవి అమ్మవారి ఎదుట వివిధ రకముల బొమ్మ లతో బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ం లోని మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సాహంగా కుంకుమార్చన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.దాతలు కుంకుమార్చనలో పాల్గొ న్న మహిళలకు జాకెట్ ముక్క,గాజులు, ప సుపు కుంకుమలు అందిం చారు.మహిళలు అమ్మ వారి ఎదుట సామూహి కంగా కుంకుమార్చన నిర్వహించుకోవటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. అమ్మవారి ఎదుట మహిళలు బతుకమ్మలు ఏర్పాటుచేసి ఆడి పాడారు.

# తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధికి ఘన సన్మానం



**మధిర, అక్టోబర్ 15 (మనం న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన మధిర మండలానికి చెందిన మర్సకట్ల స్వర్ణాకర్ కు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు ఖమ్మం జిల్లా ప్రభారీ బద్దం మహిపాల్ రెడ్డి ఘనంగా సన్మానించారు. బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరావు , మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు , బిజెపి మధిర మండల అధ్యక్షులు గడ్డం శ్రీహరి చౌదరి, జిల్లా కార్యవర్గ సభ్యులు గుండా , మండల ఉపాధ్యక్షులు యలమర్తి వీరబ్రహ్మం, జడ కృష్ణ, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి గరిడేపల్లి వేణు, కనక పూడి రమేష్ లు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం



# మధిర

మధిర - ఎర్రుపాలెం - బోనకల్- చింతకాని - ముదిగొండ

# ఘనంగా విజిలెన్స్ అవగాహన కార్యక్రమం

**– అవినీతి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**
**: హెచ్పి డిప్యూటీ జనరల్ మేనేజర్**



**మధిర, అక్టోబర్ 15 (మనం న్యూస్):** సమాజంలో, సంస్థల్లో పారదర్శకత, జవాబుదారీ తనాన్ని పెంపొందించడంతో పాటు అవినీతి నిర్మూలనపై అవగాహన కల్పించే లక్ష్యంతో విజిలెన్స్ అవగాహన కార్యక్రమాన్ని మధిర శ్రీ సాయి వెంకటేశ్వర హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ జనరల్ మేనేజర్ (విజిలెన్స్) మరే సునీల్ కుమార్, విజయవాడ డిప్యూటీ మేనేజర్ కే. శ్రీనివాస్, మార్కెటింగ్ మేనేజర్ రాహుల్, ఖమ్మం సేల్స్ ఆఫీసర్ జక్కం పవన్ నరేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన గ్యాస్ పంపిణీదారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సంస్థల అభివృద్ధికి, ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకు విజిలెన్స్ అవగాహన ఎంతో కీలకమని పేర్కొన్నారు. అవినీతి, లంచగొండితనానికి దూరంగా ఉంటూ నిజాయితీతో విధులు నిర్వహించాలని సూచించారు. అవినీతి రహిత వాతావరణం ఏర్పడటానికి ఉద్యోగులతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా పాల్గొన్నవారితో నిజాయితీ, నిష్పాక్షికత, నైతిక విలువలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. సంస్థాగత నిబంధనలు, పారదర్శక సేవల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, సేల్స్ విభాగం సిబ్బంది, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు, పాల్గొన్నారు.

# చింతకాని మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షురాలిగా జొన్నలగడ్డ మల్లీశ్వరి

**–కార్యదర్శిగా గుడిది పిచ్చయ్య ఏకగ్రీవ ఎన్నిక..**
**– జర్నలిస్టుల ఐక్యత, హక్కుల పరిరక్షణే లక్ష్యంగా నూతన కమిటీ**




**చింతకాని, అక్టోబర్ 15(మనం న్యూస్ ):** చింతకాని మండల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షురాలిగా జొన్నలగడ్డ మల్లీశ్వరి (మనం న్యూస్), కార్యదర్శిగా గుడిది పిచ్చయ్య (సి.కె. న్యూస్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఎన్నుకోవడంతో జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారంపై ఆశలు వ్యక్తమవు తున్నాయి.నూతన కమిటీ సభ్యులు అధ్యక్షురాలుగా జొన్నలగడ్డ మల్లీశ్వరి (మనం న్యూస్) లికార్యదర్శి గాగుడిది పిచ్చయ్య (సి.కె. న్యూస్) కమిటీ సభ్యులు: గడ్డం విజయ్ -- ప్రజా దర్బార్,శెట్టి సురేష్ -సందేశం టైమ్స్),గండారపు రామారావు -- సంచలన వార్త,గంటల తిరుపతాచారి-- మెట్రో ఉదయం,వేర్పుల కోటేశ్వరరావు -- పయని ంచే సూర్యుడు, చాపల మడుగు మంగతాయి -- ప్రజా వేదిక జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కు కృషి చేయాలి.ఎన్నికైన అధ్యక్షురాలు, కార్యదర్శి, కమిటీ సభ్యులకు పలువు రు శుభాకాంక్షలు తెలిపారు.

# నరసింహాపురంలో వైద్య శిబిరం




**ఎర్రుపాలెం,అక్టోబర్ 15 (మనం న్యూస్) :**ఎర్రుపాలెం మండలం నరసింహపురం గ్రామం లో నవ శకం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం నందు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ,యొక్క వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ శీలం రామకోటి రెడ్డి ఈ యొక్క వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జోగయ్య గ్రామ పెద్దలు నాగన బోయిన కాలేశ్వరరావు లక్ష్మారెడ్డి పాలకవర్గ సభ్యులు మరియు పంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఓవర్ టైమ్, సి-ఆఫ్, డ్యూఆఫ్‌లు అమలు చేయాలి

## ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శి వి.యస్. రావు

**ఖమ్మం, అక్టోబర్ 15(మనం న్యూస్):** ఆర్టీసిలో డ్రైవర్ / కండక్టర్ లు డబుల్ డ్యూటీ చేసిన సమయంలో కేవలం డబుల్ డ్యూటీ అడ్వాన్స్ మాత్రమే చెల్లించాలని, డ్యూ ఆఫ్ / సి ఆఫ్ లు ఇవ్వవద్దని సూచికలో తెలిపిన లేఖను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) విడుదల చేశారు. ఇది కార్మికుల హక్కులను హరించడం తప్ప






మరొకటి కాదని భావిస్తున్నట్లు ఎస్‌డబ్ల్యూఫ్ అధ్యక్ష కార్యద ర్శులు వీరాంజనేయులు, వివిస్ రావు తెలిపారు. 2019 నుండి ఆర్టీసి కార్మికోద్యమంపై తీవ్ర ఆంక్షలు అమలు చేసి, కార్మికుల గొంతునొక్కి వేశారన్నారు. కార్మికుల సమ్మె పోరాటంతో ప్రస్తుత ప్రభుత్వం స్పందించి, ఆర్టీసిలో ప్రజాతంత్ర హక్కును పునరుద్ధరిస్తామని, యూనియన్ల అనుమతిస్తామని హామీ ఇచ్చి, 2026 అక్టోబర్ 9న గుర్తింపు ఎన్నికలు జరిపిందన్నారు. అక్టోబర్ 14, 15 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ జరుగుతుందని, తుది ఫలితాలను అక్టోబర్ 17న ప్రకటించిన అనంతరం, ఆర్టీసిలో ఎలక్షన్ కోడ్ పూర్తవుతుందని తెలిపారు. చట్టాలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు రోల్ మోడల్ గా ఉండాల ని, టిజిఎస్ ఆర్టీసిలో చట్టాలను పదే పదే ఉల్లంఘిస్తున్నారని పేర్కొన్నారు. కార్మికుల ఓవర్ టైమ్ డ్యూటీలు, డబుల్ డ్యూటీలు చేసినప్పుడు ఓవర్ టైమ్ ఎలా చెల్లించాలో, డ్యూ ఆఫ్, సి-ఆఫ్ లు ఎలా ఇవ్వాలో మోటారు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యాక్ట్ 1961 లోని చాప్టర్ - 8 లోని సెక్షన్ 26, సబ్ సెక్షన్ 1, 2, 3, 4 నిర్దేశిస్తున్నాయన్నారు. కార్మికుడు డబుల్ డ్యూటీ చేసినప్పుడు, లేదా ఆఫ్ క్యాన్సిల్ చేసుకొని డ్యూటీ చేసినప్పుడు అతనికి నార్మల్ వేతనానికి రెండింతలు చెల్లించాలని చట్టం నిర్దేశించడంతో పాటు ఆర్టీసి సర్క్యులర్స్ కూడా వున్నాయన్నారు. వాటిని ఉల్లంఘించి డబుల్ డ్యూటీ అడ్వాన్స్' పేరుతో కొంత మొత్తం చెల్లిస్తారు తప్ప ఓవర్ టైమ్ క్లెయిమ్ చేసుకోనివ్వడం లేదు. దీంతో కార్మికులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారుని, తమ స్వంత అవసరాలకు సెలవు తీసుకోవడానికి కూడా కార్మికులు తమ కుటుంబాలకు దూరంగా వుంటూ డబుల్ డ్యూటీలు చేసుకొని సెలవులు తీసుకొంటున్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య హక్కయిన యూనియన్లను పునరుద్ధరించామని, ఎన్నికలు నిర్వహంచడం పూర్తి కాకముందే ఇటువంటి లేఖలను విడుదల చేయడం సరైంది కాదని అన్నారు. అందుకని ఆఫ్ క్యాన్సిల్, స్పెషల్ ఆఫ్ క్యాన్సిల్, డబుల్ డ్యూటీ చేపించిన సమయంలో ఎంటిడబ్ల్యూ యాక్ట్ 1961 ప్రకారం కార్మికునికి రావలసిన ఓవర్ టైమ్, సి-ఆఫ్, డ్యూ ఆఫ్ లు అమలు చేయాలని, సూచికలో తెలిపిన లేఖను ఉపసంహ రించుకొనేలా చూడాలని కోరారు.




# 48వ డివిజన్ గణేష్ నగర్లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

## అల్లే సాయికిరణ్ - రూపాదేవి దంపతుల ఆధ్వర్యంలో వేడుకలు

**ఖమ్మం, అక్టోబర్ 15(మనం న్యూస్):** ఖమ్మం నగరంలోని 48వ డివిజన్ గణేష్ నగర్లో ఖమ్మం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లే సాయికిరణ్, రూపాదేవి దంపతుల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను అత్యంత వైభవంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ పునకొల్లు నీరజ, ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్.కె. ఖాదర్ బాబా, కాంగ్రెస్ జిల్లా నాయకులు కమర్తపు మురళి 3 టౌన్ డి-బ్లాక్ అధ్యక్షులు బాలగంగాధర్ తిలక్, బోజడ్ల సత్యానారాయణ, ప్రసన్న, రజ్జి యూసఫ్ సురేష్ హాజరై బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే ఈ పండుగ మహిళల ఐక్యతకు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతిబింబమని అన్నారు. ఇలాంటి పండుగలను అందరూ కలిసిమెలిసి జరుపుకోవడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. బతుకమ్మ వేడుకలు పాల్గొన్న మహిళకు మహిళా మణులకు ఫస్ట్ సెకండ్ థర్డ్ ప్రైజ్ లను వచ్చిన ముఖ్య అతిథులు బహుమతి ప్రదానం చేశారు. ఈ వేడుకల్లో ఖమ్మంకాంగ్రెస్ పార్టీ సెక్రటరీ బోజడ్ల సత్యనారాయణ కాంగ్రెస్ డివిజన్ నాయకులు పాలకుర్తి నాగేశ్వరరావు, మొక్క శేఖర్ కోయ బాలాజీ వార శివ సారంగపాణి బుడిగ వెంకన్న రాహుల్ రామకృష్ణ సతీష్ దాసు వంశీ హరీష్ సైదులుతదితరులు పాల్గొన్నారు.

# పూల పండుగలో పరిమళించిన ఆత్మీయత

## ఖమ్మం గణేష్ నగర్లో ఘనంగా అట్ల బతుకమ్మ సంబరాలు
## 150 మంది మహిళలకు బహుమతులు అందజేత

**ఖమ్మం, అక్టోబర్ 15(మనం న్యూస్):** రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు.. సంప్రదాయ దుస్తుల్లో మహిళల సందడి.. పాటలు, ఆటలతో వెల్లివిరిసిన ఆనందం.. ఇలా ఖమ్మం నగరంలోని 48వ డివిజన్ గణేష్నగర్ లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ జిల్లా నాయకులు తోట రామారావు, తోట గోవిందమ్మ దంపతుల ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. మహిళలు వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మల చుట్టూ తిరుగుతూ సంప్రదాయ పాటలు పాడి, ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకలు గణేష్నగర్లో పండుగ వాతావరణాన్ని నింపాయి. బతుకమ్మలతో పాల్గొన్న 150 మంది మహిళలకు బహుమతులు అందజేశారు. జి. జ్యోతి ప్రథమ, ఎం. ఉమా ద్వితీయ, సీహెచ్ మానస తృతీయ బహుమతులు అందుకున్నారు. మిగిలిన 147 మంది మహిళలకు కూడా ప్రత్యేక బహుమతులు అందించి నిర్వాహకులు, ఈ బహుమతుల కార్యక్రమంలో పాల్గొన్న వారు విజయ్ కుమార్, పగడాల నాగరాజు, మాటేటి కిరణ్,




పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జేసీ కృష్ణ, బచ్చు తోట రమేష్, డాక్టర్ తోట లక్ష్మణ్, రాంకీ శ్యాంబాబు, పోలెపొంగు వెంకట్, మేకల అనురాధ, నామ అనిత, కొండిశెట్టి పుణ్యవతి, పున్న అమల, గంధసిరి పద్మ, జలగం తిరుపతమ్మ, బీఎస్ఎన్ఎల్ వీరస్వామి, నామా తోకల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. విక్రమ్, శాబాస్ సాయి, అరవింద్, ఓంకారమ్మ, దేవబత్తిని రాము, సునీత, తరుణ్, శాబాస్ రమణ పాల్గొన్నారు.

# శ్రీ మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం

**ఖమ్మం, అక్టోబర్ 15(మనం న్యూస్):** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 48వ డివిజన్ ఎఫ్‌సిఐ గోడౌన్ వద్ద 3వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తోట దంపతులు



పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకొని అన్న వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తోట గోవిందమ్మ రామారావు మాట్లాడుతూ మూడేళ్లుగా ఈ ప్రాంతంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దుర్గామాతను అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తూ పదవ రోజున విజయదశమి పండుగను జరుపుకుంటారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో మరెన్నో వార్షికోత్సవాలు జరుపుకోవాలని తెలియజేశారు. తదనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు తోట దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు నరేష్ భయ్యా, రాజారెడ్డి, టైలర్ శీను, ఉమ, అనిత, శ్రీజ,, జానకి, తదితరులు పాల్గొన్నారు.

# .రిక్కా బజార్ వద్ద అన్నదానం

**ఖమ్మం, అక్టోబర్ 15(మనం న్యూస్):** నగరంలోని 25వ డివిజన్ రిక్కా బజార్ అమ్మ భవాని ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులుతో కలిసి అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదానం అన్ని దానాల్లోకెల్లా గొప్పదని పేర్కొన్నారు. ఆకలితో ఉన్నవారికి కడుపునిండా భోజనం పెట్టడం ఎంతో సంతృప్తినిస్తుందని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు . భక్తులు తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించి ఆమె కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు.



# 22న కొమరం భీమ్ విగ్రహావిష్కరణ

## జయప్రదం చేయాలని కోరుతూ

## ప్రచార రథాలు ప్రారంభం

**దుమ్ముగూడెం అక్టోబర్ 15 (మనం న్యూస్):** దుమ్ముగూడెం మండల ఆదివాసి సంఘాల ఐక్య కార్యచరణ వేదిక ఆధ్వర్యంలో మండల పరిధిలోని ములకపాడు కొమరం భీమ్ సెంటర్ (వై జంక్షన్) వద్ద ఈ నెల 22న జరుగనున్న అమరవీరుడు ఆదివాసి ఆరాధ్య దైవం కొమురం భీమ్ విగ్రహావిష్కరణ,భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ దుమ్ముగూడెం ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ప్రచార రథాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు మాట్లాడుతూ.. అక్టోబర్ 22న నిర్వహించే ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి ఆదివాసి గిరిజన యువతీ యువకులు,ప్రజలు, మిత్రపక్షాల నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.సుమారు 20 వేల మంది జన సమీకరణతో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడుతుందని వారు స్పష్టం చేశారు. ఆదివాసి హక్కుల సాధన కోసం పోరాడిన కొమరం భీమ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు కొమరం దామోదరావు కుంజా శ్రీనివాసరావు సోయం కామరాజు, కురసం రవి, సోడే తిరుపతిరావు,ముర్రం వీరభద్రం, పెనుబల్లి చంటి, కారం సుబ్బారావు, కల్లూరి ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# టేకుచెట్ల నరికివేతపై సమగ్ర విచారణ జరపాలి

**– అక్రమంలో భాగస్వాములైన వారందరిపైనా కేసులు నమోదు చేయాలి**

**– బీఆర్ఎస్ నేతలు కట్టా అజయ్ కుమార్, డాక్టర్ లక్కినేని రఘు డిమాండ్**





**కల్లూరు అక్టోబర్ 15 (మనం న్యూస్):** మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో 10 టేకు చెట్ల నరికివేత ఘటనపై సమగ్ర విచారణ జరిపి, ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వారందరిపైనా కేసులు నమోదు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలో నరికివేసిన టేకు చెట్లను పరిశీలించి, తిరిగి పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ సభ్యులు కట్టా అజయ్ కుమార్, డాక్టర్ లక్కినేని రఘు మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలోనే టేకు చెట్లు నరికివేతకు గురికావడం ఆందోళనకరమన్నారు. ఈ ఘటన వెనుక ఎవరెవరి ప్రమేయం ఉందో వెలికితీయాలని డిమాండ్ చేశారు. కేవలం ఇద్దరిపై మాత్రమే అటవీశాఖ అధికారులు కేసులు నమోదు చేయడం సరిపోదని, చెట్ల నరికివేత నుంచి కలప తరలింపు వరకు ఇందులో భాగస్వాములైన వారందరినీ గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.నరికివేసిన 10 టేకు చెట్ల విలువ సుమారు రూ.10 లక్షల వరకు ఉంటుందని వారు పేర్కొన్నారు. చెట్ల నరికివేత, కలప తరలింపులో ట్రాక్టర్‌పై ఉన్నవారితో పాటు ఇతరుల పాత్రను కూడా విచారించాలని సూచించారు. ప్రభుత్వ అండదండలు లేకుండా ఇలాంటి ఘటన జరిగే అవకాశం లేదని ఆరోపిస్తూ, ఈ వ్యవహారంపై అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుర కౌన్సిలర్లు పెడకంటి రామకృష్ణ, కనపర్తి శ్యామల రాజ్ కుమార్, ఇస్మాయిల్, దార్ల రమేష్, ఇంతియాజ్, పెద్ద బోయిన నాగమల్లేశ్వరరావు, పుసులూరి శ్రీనివాసరావు, మేకల కృష్ణ, షేక్ కమ్లి, అంజన్ రావు, రావి సూర్యనారాయణ,కృష్ణ, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మండలాధికారులకు తెదేపా నాయకులు వినతి..





**తల్లాడ, అక్టోబర్ 15 (మనం న్యూస్):** తల్లాడ గ్రామంలో నిర్మాణంలో ఉన్న గ్రామ సమైక్య భవనం పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో ఉన్న వాలీబాల్ కోర్టును కల్లూరు రోడ్డులోని గ్రామీణ క్రీడా ప్రాంగణానికి తరలించాలని కోరుతూ టీడీపీ మండల అధ్యక్షుడు సరికొండ శ్రీనివాసరాజు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు తొం డపు రవికుమార్ బుధవారం ఎంపీడీఓ అంబటి శ్రీధర్‌రాజు, ఈఓ హరికృష్ణ, ఎమ్మార్వో పి. కరుణాకర్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.తల్లాడలోని ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో ఉన్న వాలీబాల్ కోర్టు కారణంగా కార్యాలయాలకు వచ్చే ప్రజలు, విధులు నిర్వహించే అధికారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటలు కొనసాగుతు ండటంతో వాహనాల రాకపోకలకు, కార్యాలయాల వద్దకు వచ్చే ప్రజలకు అసౌకర్యం కలుగుతోందని పేర్కొన్నారు.ఈ విషయంపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రస్తుత వాలీబాల్ కోర్టును కల్లూరు రోడ్డులోని గ్రామీణ క్రీడా ప్రాంగణానికి తరలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయ కులు, సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సరికొండ శ్రీనివాసరాజు, తొండపు రవికుమార్ కోరారు.గ్రామ సమైక్య భవనం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, వాలీబాల్ కోర్టు తరలింపు, 20 కుంటల స్థలంలో క్రీడా ప్రాంగణం అభివృద్ధికి సంబంధించిన అంశాలపై సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ, ఈఓ, ఎమ్మార్వోలను వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు.

# 20 ఏళ్ల తర్వాత ఒక్కచోట చేరిన పూర్వ విద్యార్థులు

**– ప్రభుత్వ జూనియర్ కళాశాల పెనుబల్లిలో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం**



**పెనుబల్లి అక్టోబర్ 15(మనం న్యూస్ ):** పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల పెనుబల్లిలో 2004--2006 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ఆర్ట్స్ విభాగంలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు 20 ఏళ్ల తర్వాత ఒక్కచోట చేరి ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్నో ఏళ్ల తర్వాత తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను కలుసుకోవడంతో విద్యార్థుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. కళాశాల నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.ఈ సందర్భంగా తమకు విద్యాబోధన చేసి, ఉన్నత స్థాయికి ఎదిగేందుకు మార్గదర్శకులుగా నిలిచిన అధ్యాపకులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అప్పటి కళాశాల ప్రిన్సిపల్ బండి రామచంద్రారెడ్డి, ప్రస్తుత నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎల్. వెంకటేశ్వర్లు, కామర్స్ లెక్చరర్ సరళ, ఝాన్సీ రాణి, ఇంగ్లీష్ లెక్చరర్ రాజగోపాల్, హిస్టరీ లెక్చరర్ వినోద్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జీనుగు రత్నాకర్‌లను శాలువాలతో సత్కరించి తమ కృతజ్ఞతలను తెలియజేశారు.రెండు దశాబ్దాల తర్వాత నిర్వహించిన ఈ సమ్మేళనం పూర్వ విద్యార్థులు, గురువుల మధ్య ఉన్న అనుబంధాన్ని మరోసారి గుర్తుచేసింది. విద్యార్థి జీవితంలో గురువుల పాత్ర ఎంత గొప్పదో చాటిచెప్పేలా ఈ ఆత్మీయ సమ్మేళనం సాగింది. పాత మిత్రుల కలయిక, గురువుల ఆశీర్వచనాలతో కార్యక్రమం ఆహ్లాదకరంగా ముగిసింది.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం..




# కల్లూరు

కల్లూరు మున్సిపాలిటీ - కల్లూరు మండలం - తల్లాడ

# కళాశాల, న్యాయస్థానం ఏర్పాటు చేయాలి

**– కాంగ్రెస్ నేత రామకోటమ రాజు..**



**తల్లాడ, అక్టోబర్ 15 (మనం న్యూస్):** తల్లాడ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, న్యాయస్థానంకోర్టు ఏర్పాటు చేయాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, భట్రాజు సంఘము రాష్ట్ర కార్యదర్శి డి. రామ కోటం రాజు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు 6 కోర్టులు మంజూరు చేసింది అని ఒకటి నెలకొండపల్లి లో ఏర్పాటు చేస్తున్నారని, ప్రయత్నం చేస్తే తల్లాడలో ఏర్పాటుజరుగుతుంది అని ఆయన అన్నారు.ఒకప్పుడు పక్కన వున్న ఏన్కూర్, కల్లూరు, వైరా మండలాలు చాలా వెనకపడి ఉండేవి అని, ప్రస్తుతం అవి చాలా అభివృద్ధి చెందియీ అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా తల్లాడ మండల కేంద్రం అభివృద్ధికి నోచుకోలేదని, గత 10 సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం తల్లాడ అభివృద్ధికి చేసింది ఏమి లేదని ఆయన అన్నారు. అంతకు ముందు తల్లాడ మండలం మధిర నియోజకవర్గంలో ఉండేది అని అప్పుడు కూడా ఈ మండల అభివృద్ధి జంగలేదని రాజు అన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని సత్తుపల్లి శాసనస భ్యురాలు మట్టా రాగమయి దయానంద్ వున్నారని, ఈ సమయంలో జూనియర్ కళాశాల, కోర్టు ఏర్పాటుకు కృషి చేసి మండల అభివృద్ధికి తోడ్పాడాలి అని రాజు కోరారు. ఈ ఏర్పాటు లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి. శ్రీనివాస రెడ్డి సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.



# పెద్దల సమక్షంలో ప్రేమ జంటకు పెళ్లి

**కామేపల్లి,అక్టోబర్ 15 (మనం న్యూస్):** గత కొంతకాలంగా ప్రేమించుకుని ప్రేమ పెళ్లికి సిద్ధమైన తరుణంలో పెద్దలు ప్రేమ పెళ్లికి నిరాకరించడంతో. ప్రియురాలు ప్రేమికుడి ఇంటి వద్ద ఆందోళనకు దిగింది.వివరాల్లోకి వెళ్లితే మండల పరిధిలోని బర్లగూడెం గ్రామానికి చెందిన బానోతు కళ్యాణ్,అదే గ్రామానికి చెందిన మాలోతు శాంతి గత కొంతకాలంగా ప్రేమించుకున్నారు.ప్రేమ పెళ్లి కి పెద్దలు అభ్యంతరం తెలపడంతో ప్రియురాలు పోలీసులను ఆశ్రయించింది.కామేపల్లి పోలీసులు ప్రేమ జంటకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం తాళ్లగూడెం గ్రామంలో ని తిరుపతమ్మ దేవాలయం వద్ద పెద్దల సమక్షంలో ప్రేమ జంటకు వివాహం జరిపించారు. దీంతో ప్రేమ జంట ఒకటైంది.

# వేంసూరులో సండ్ర పరామర్శ..

**వేంసూరు అక్టోబర్ 15, (మనం న్యూస్):** వేంసూరు మండలం కొత్తూరు గ్రామానికి చెందిన జాలిపర్తి కృష్ణయ్య ఇటీవల మరణించగా గురువారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



మనం

జనం కోసం అక్షర యజ్ఞం

# కొత్తగూడెం

కొత్తగూడెం కార్పొరేషన్ - సింగరేణి

## నూతన ఎస్‌హెచ్‌ఓ సీఐ జితేందర్‌కు టిఎమ్మార్పీఎస్ నాయకుల అభినందనలు

**- కొత్త బాధ్యతల్లో ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలి**



**కొత్తగూడెం టౌన్ అక్టోబర్ 15 ( మనం న్యూస్ ) :** 1వ టౌన్ పోలీస్ స్టేషన్‌లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ ( ఎస్ హెచ్ ఓ)గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ జితేందర్‌ను టి.ఎం.ఆర్. పి ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు జె. శ్రీనివాస్, జిల్లా నాయకులు ఇనగంటి శ్రీనివాస్‌తో పాటు రాష్ట్ర కమిటీ నాయకులు సీఐ జితేందర్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ జితేందర్ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా పనిచేయాలని నాయకులు ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పేర్కొన్నారు. సీఐ జితేందర్ తన నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని టిఎంఆర్పిఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ సబ్ స్టేషన్లో రక్షణ చర్యలు ముఖ్యం

**- హై వోల్టేజీ పనుల్లో జాగ్రత్తలు పాటించాలని**

**- డైరెక్టర్ ఆఫ్ మైన్ సేఫ్టీ(ఎలక్ట్రికల్) కె.మహేశ్వర్ రెడ్డి సూచించారు**

**- 132 కేవీ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ భద్రతా తనిఖీ**



**కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 15(మనం న్యూస్):** సబ్ స్టేషన్లలో హై వోల్టేజీ పనుల్లో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని డైరెక్టర్ ఆఫ్ మైన్ సేఫ్టీ (ఎలక్ట్రికల్) కె.మహేశ్వర్ రెడ్డి సూచించారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేట్ పరిధిలోని 132 కేవీ సబ్‌స్టేషన్‌ను గురువారం డైరెక్టర్ ఆఫ్ మైన్ సేఫ్టీ ఎలక్ట్రికల్ కె.మహేశ్వర్ రెడ్డి సందర్శించి విద్యుత్ భద్రతా ప్రమాణాల అమలుపై తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ హై వోల్టేజీ విద్యుత్ పరికరాల వద్ద పనిచేసే సమయంలో తగిన రక్షణ చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు షట్‌డౌన్ విధానాన్ని కచ్చితంగా పాటించాలని సరైన ఐసోలేషన్ ఎర్తింగ్ అనుమతి పత్రాల ప్రక్రియలను అనుసరించిన తర్వాతే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఎత్తయిన ప్రదేశాల్లో పనిచేసేటప్పుడు నాణ్యమైన సేఫ్టీ బెల్ట్ లేదా ఫుల్ బాడీ హార్నెస్‌ను తప్పనిసరిగా ధరించాలని సూచించారు. విద్యుత్ పనుల సమయంలో రక్షణాత్మక హ్యాండ్ గ్లోవ్స్, ఎలక్ట్రికల్ ఇన్సులేటింగ్ షూస్ తగిన ఆర్క్ ఫ్లాష్ ప్రొటెక్షన్ కిట్ వంటి వ్యక్తిగత రక్షణ పరికరాలను వినియోగించాలని తెలిపారు. సబ్‌స్టేషన్‌లో పనిచేసే ప్రతి ఉద్యోగి భద్రతకు ప్రాధాన్యతనిస్తూ నిర్దేశిత భద్రతా నియమాలు ఆపరేటింగ్ విధానాలను కచ్చితంగా పాటించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రమాదరహిత వాతావరణంలో విధులు నిర్వహిస్తూ సబ్‌స్టేషన్‌ను భద్రతా ప్రమాణాల్లో ప్రథమ శ్రేణిలో నిలపాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. డైరెక్టర్ ఆఫ్ మైన్ సేఫ్టీ(ఎలక్ట్రికల్)కె.మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ భద్రతా తనిఖీలో డిడిఎంఎస్ షేక్ నాగుల్ మీరా, డిడిఎంఎస్ దేవ్ కిషన్ శర్మ, జనరల్ మేనేజర్(ఈ అండ్ఎం) సెంట్రల్ వర్క్ షాప్ కె.రామ్మోహన్, జనరల్ మేనేజర్(ఈ అండ్ఎం) వర్క్ షాప్ అండ్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ వై.విజయ శేఖర్ బాబు, సబ్‌స్టేషన్ డిజిఎం కె.వేలాద్రి, ఎస్ఈ(ఈ అండ్ ఎం) వి.నరేంద్ర కుమార్, డివైఎస్ఈ ఎం.డి. ఫరూక్, జేఈ(ఈ అండ్ఎం) కోట శ్రీనివాసరావు, సూపర్‌వైజర్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు!

**- సంస్థ ఆస్తులను విక్రయించి బాధితులకు చెల్లింపులు చేయాలి**

**- బినామీ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలి.. ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి**

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం టౌన్ అక్టోబర్ 15 (మనం న్యూస్) :** అగ్రిగోల్డ్ బాధితులకు సంపూర్ణ న్యాయం జరిగేంతవరకు ఉద్యమాలు, పోరాటాలు కొనసాగిస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం సరికాదని, బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయం శేషగిరి భవన్‌లో గురువారం జిల్లాస్థాయి అగ్రిగోల్డ్ బాధితుల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, రెక్కాడితే గానీ డొక్కాడని చిరువ్యాపారులు, రైతులు, పేదలు తమ కష్టార్జితాన్ని భవిష్యత్తు అవసరాల కోసం పొదుపు చేసుకుంటే అగ్రిగోల్డ్ సంస్థ వారిని నిలువునా మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఏళ్లు గడుస్తున్నా బాధితులకు అందని న్యాయం :** అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయడంలో గత పాలకులు నిర్లక్ష్యం వహించడం వల్ల సంవత్సరాలు గడుస్తున్నా బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగడం లేదని విమర్శించారు. లక్షలాది మంది పేద కుటుంబాలు తమ పొదుపు సొమ్మును కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సంస్థపై నమ్మకంతో పెట్టుబడులు పెట్టిన బాధితులు, ఏజెంట్లు ఆర్థికంగా చితికిపోయి మానసిక క్షోభకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు బాధితులు, ఏజెంట్లు ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బాధిత కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని స్పష్టం చేశారు.

**ఆస్తులను విక్రయించి బాధితులకు చెల్లింపులు చేయాలి:**

అగ్రిగోల్డ్ సంస్థకు సంబంధించిన వేల కోట్ల రూపాయల విలువైన ఆస్తులను వెంటనే గుర్తించి, చట్టపరమైన ప్రక్రియ ద్వారా విక్రయించి వచ్చిన మొత్తాన్ని బాధితులకు సత్వరమే పంపిణీ చేయాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ యాజమాన్యం బినామీ పేర్లతో దాచిపెట్టిన ఆస్తులను గుర్తించి ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకోవాలని కోరారు. బాధితుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. బాధితులకు చెల్లింపులు చేయడంతో పాటు, అగ్రిగోల్డ్ సంస్థ మోసాల కారణంగా బలవన్మరణాలకు పాల్పడిన బాధితులు, ఏజెంట్ల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆర్థికంగా అండగా నిలవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**బాధితుల పక్షాన అసెంబ్లీలో గళమెత్తుతాం**

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగేలా శాసనసభలో గళమెత్తుతామని కూనంనేని సాంబశివరావు భరోసా ఇచ్చారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి బాధితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేంతవరకు సీపీఐ వారి పక్షాన నిలబడి పోరాటాలను కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచందర్ రావు, రైతు సంఘం జిల్లా నాయకుడు వై.ఎస్. గిరి, తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం నాయకులు, అగ్రిగోల్డ్ బాధితులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## యువ గజల్ కవి రాజేష్‌కు ప్రతిష్ఠాత్మక పురస్కారం

**- దాశరథీ--సినారె తెలుగు గజల్ పురస్కారంతో ఘన సత్కారం**

**కొత్తగూడెం, టౌన్ అక్టోబర్ 15 (మనం న్యూస్):** పట్టణానికి చెందిన యువ గజల్ కవి రాజేష్ ప్రతిష్ఠాత్మకమైన దాశరథి--సినారె తెలుగు గజల్ పురస్కారాన్ని అందుకున్నారు. గుంటూరులో బుధవారం నిర్వహించిన ప్రముఖ గజల్ గాయకుడు మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్ 40 వసంతాల గజల్ గాన వేడుకలు, తెలుగు గజల్‌కు 60 వసంతాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన ఉత్సవాల్లో రాజేష్‌కు ఈ పురస్కారాన్ని ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి. కృష్ణమోహన్, తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షకుడు, శాసనసభ్యుడు మండలి బుద్ధప్రసాద్, మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్ చేతుల మీదుగా రాజేష్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. తెలుగు సాహిత్య రంగంలో గజల్ ప్రక్రియకు చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం లభించడం విశేషం.

**ప్రముఖుల సమక్షంలో పురస్కార ప్రదానం**

ఈ వేడుకల్లో పద్మభూషణ్ పురస్కార గ్రహీత, విశ్వ హిందీ పరిషత్ అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, మాజీ పార్లమెంట్ సభ్యుడు లగడపాటి రాజగోపాల్, ఆంధ్రప్రదేశ్ తెలుగు భాషా సంఘం అధ్యక్షుడు విక్రమ్ పూల, తెలుగు సంస్కృత సంస్థ అధ్యక్షుడు విల్సన్ శరత్ చంద్ర, నాటక రంగ అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, గజల్ కవులు రెంటాల వెంకటేశ్వరరావు, రసరాజుతో పాటు పలువురు ప్రముఖులు, సాహితీవేత్తలు, మేధావులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రముఖుల సమక్షంలో కొత్తగూడెం కవికి ఈ పురస్కారం లభించడం పట్ల సాహితీ వర్గాల్లో హర్షం వ్యక్తమైంది. తెలుగు గజల్ ప్రక్రియపై యువతలో ఆసక్తిని పెంపొందించేందుకు ఇలాంటి పురస్కారాలు ప్రోత్సాహాన్ని అందిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.



**గురువు ప్రోత్సాహమే స్ఫూర్తి**

పురస్కార గ్రహీత రాజేష్ మాట్లాడుతూ, దాశరథి--సినారె తెలుగు గజల్ పురస్కారం అందుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. గజల్ రచనలో ఓనమాలు దిద్దించి, తనకు మార్గదర్శకత్వం అందించిన డాక్టర్ గజల్ శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మానవ వికాసంలో సాహిత్యం, సంగీతం, కళలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. మనిషిలో ఆలోచనా దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో మానవీయ విలువలను విస్తరించేందుకు సాహిత్యం దోహదపడుతుందని అన్నారు. సాహిత్యం, సంగీతం, కళల ద్వారా తన ప్రయాణాన్ని మరింత ముందుకు కొనసాగిస్తానని రాజేష్ వెల్లడించారు.

**ఉమ్మడి ఖమ్మం జిల్లా కవుల అభినందనలు**

కొత్తగూడెం పట్టణానికి చెందిన యువ కవి రాజేష్‌కు ప్రతిష్ఠాత్మక తెలుగు గజల్ పురస్కారం లభించడంపై ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన కవులు, రచయితలు, సాహితీ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. రాజేష్‌ను అభినందిస్తూ, భవిష్యత్తులో సాహిత్య రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. స్థానికంగా సాహిత్యంపై ఆసక్తి కలిగిన యువతకు రాజేష్ సాధించిన ఈ గుర్తింపు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు.

మనం



# కొత్తగూడెం నియోజకవర్గం

కొత్తగూడెం కార్పొరేషన్ - చుంచుపల్లి - లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్

# కవ్వంపల్లి సత్యనారాయణ పాదయాత్రను విజయవంతం చేయాలి

**– బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల దళిత వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం**
**– కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గద్దల రమేష్**



**చుంచుపల్లి అక్టోబర్ 15 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చేపట్టనున్న చారిత్రాత్మక పాదయాత్రను ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గద్దల రమేష్ పిలుపునిచ్చారు. కొత్తగూడెం పట్టణంలోని విద్యానగర్‌లో ఉన్న పొంగులేటి శ్రీనన్న క్యాంపు కార్యాలయంలో గురువారం గద్దల రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, గతంలో తెలంగాణను పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు చేశారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్యతో పాటు దళిత, బహుజన వర్గాలపై పెరుగుతున్న దాడులు, వేధింపులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) జాతీయ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు మల్లికార్జున ఖర్గేపై బీజేపీ నాయకులు ప్రదర్శించిన కుల వివక్ష, అనుచిత ప్రవర్తనను తీవ్రంగా నిరసించారు. జాతీయ స్థాయిలో కీలక స్థానంలో ఉన్న నాయకుడికే ఇలాంటి పరిస్థితులు ఎదురైతే, సామాన్య దళితుల పరిస్థితి ఎలా ఉంటుందని ప్రశ్నించారు. తెలంగాణ శాసనసభ స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ నాయకుడు తాతా మధు చేసినట్లు పేర్కొన్న అవమానకర వ్యాఖ్యలు రాజ్యాంగ వ్యవస్థలను, దళిత సామాజిక వర్గాన్ని అవమానించే విధంగా ఉన్నాయని గద్దల రమేష్ విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నివాసమైన ఎర్రవెల్లి ఫామ్‌హౌస్ వద్ద న్యాయమైన డిమాండ్ల కోసం నిరసన తెలిపిన దళితులు వెళ్లిన అనంతరం ఆ ప్రాంతాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేశారనే ఆరోపణలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు కుల ఆధిపత్య భావజాలాన్ని ప్రతిబింబిస్తున్నాయని, దళిత సమాజ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**దళిత వ్యతిరేక విధానాలపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తాం**

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల దళిత వ్యతిరేక విధానాలను, కుల వివక్షకు సంబంధించిన అంశాలను తెలంగాణలోని ప్రతి పల్లెకు, ప్రతి ఇంటికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాదయాత్ర చేపట్టనున్నట్లు గద్దల రమేష్ తెలిపారు. ఈ పాదయాత్ర ద్వారా ప్రజల్లో సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ విలువలపై చైతన్యం పెంపొందిస్తామని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఆయా పార్టీల విధానాలకు ప్రజలే తగిన సమాధానం చెబుతారని అన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్‌కు చెందిన జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

**సమావేశంలో పాల్గొన్న నాయకులు:**

ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ వెంకట నరసయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆంథోటి పాల్, అధికార ప్రతినిధి ఉమా, వైస్ చైర్మన్లు పడిసరి శ్రీను, అర్జున్ రావు, జనరల్ సెక్రటరీలు దార చిరంజీవి, మోదుగు రామకృష్ణ, మిడిదొడ్డి సంపత్ కుమార్, భారతి, కార్యదర్శులు నులకతాటి శ్రీను, ఆనందరావు, రాయపూడి సుధారాణి, జగదీష్, పినపాక నియోజకవర్గ అధ్యక్షుడు కొట్టే అనిల్ కుమార్, భద్రాచలం నియోజకవర్గ నాయకుడు దీక్షిత్‌తో పాటు వివిధ మండల, పట్టణ అధ్యక్షులు, ఎస్సీ సెల్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తగూడెం--ఖమ్మం రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలి

**– పారిశ్రామిక, వాణిజ్య అభివృద్ధికి రహదారి విస్తరణ కీలకం**
**– కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలి**
**– ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్**



**కొత్తగూడెం టౌన్ , అక్టోబర్ 15 (మనంన్యూస్) :** కొత్తగూడెం--ఖమ్మం రహదారిని తక్షణమే జాతీయ రహదారిగా ప్రకటించి, నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా విస్తరించి సమగ్రంగా అభివృద్ధి చేయాలని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు కేంద్ర మంత్రికి వినతిపత్రాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ.. కొత్తగూడెం--ఖమ్మం రహదారి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్), కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్) వంటి భారీ పారిశ్రామిక సంస్థలతో పాటు వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలకు ఎంతో కీలకమని పేర్కొన్నారు. బొగ్గు, విద్యుత్ రంగాలకు సంబంధించిన రవాణాతో పాటు ఏజెన్సీ, గ్రామీణ ప్రాంత ప్రజల రాకపోకలకు ఈ మార్గం ప్రధాన ఆధారంగా ఉందన్నారు. ఈ రహదారిని జాతీయ రహదారిగా అభివృద్ధి చేయడం ద్వారా ప్రయాణ సమయం తగ్గడంతో పాటు రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు, రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో వ్యవసాయ, పారిశ్రామిక, వాణిజ్య రంగాలు మరింత అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ప్రజలకు విద్య, వైద్య సేవలు సులభంగా అందుబాటులోకి రావడంతో పాటు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి కూడా దోహదపడుతుందని అన్నారు. కొత్తగూడెం ప్రాంత ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రహదారి అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కూనంనేని సాంబశివరావు కోరారు. జాతీయ రహదారిగా గుర్తింపు కల్పించడంతో పాటు అవసరమైన నిధులు కేటాయించి పనులను వేగవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# చంద్రుగొండ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన విజయ కుమారి



**చంద్రుగొండ అక్టోబర్ 15 (మనం న్యూస్) :** సాధారణ బదిలీలో భాగంగా చంద్రుగొండ నూతన ఎస్సైగా డి విజయ కుమారి బాధ్యతలు స్వీకరించారు. కొత్తగూడెం త్రీ టౌన్ ఎస్ఐగా బాధ్యతలు నిర్వహిస్తూ సాధారణ బదిలీలో భాగంగా చంద్రుగొండకు బదిలీ వచ్చారు. గురువారం చంద్రుగొండ పోలీస్ స్టేషన్ లో ఆమె ప్రస్తుత ఎస్సై శివరామకృష్ణ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తామని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మహిళల భద్రత, నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ప్రజల సహకారంతో చంద్రుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలను కాపాడేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు.

# వైద్యుడి అరెస్ట్



**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 15 (మనం న్యూస్):** వైద్యం పేరుతో వేధింపులకు గురిచేశాడని ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వైద్యుడు నాడికూడి శైలేష్ కుమార్ (39)పై చుంచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనంతరం న్యాయస్థానంలో హాజరుపరచగా, ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. కొత్తగూడెంలోని విద్యానగర్ కాలనీలో ఉన్న శ్రీ కృష్ణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యుడిగా పనిచేస్తున్న శైలేష్ కుమార్‌పై బాధిత మహిళ ఫిర్యాదు చేయడంతో చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 114/2026గా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీల నిరోధక చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా అక్టోబర్ 15వ తేదీ తెల్లవారుజామున విద్యానగర్ కాలనీ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకొని, చట్టపరమైన ప్రక్రియ అనంతరం అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు.

# డ్రంకెన్ డ్రైవ్ కేసులో నలుగురికి జైలు శిక్ష

**దమ్మపేట, అక్టోబర్ 15:(మనం న్యూస్):** మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులో నలుగురు వ్యక్తులకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జి, ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ డాక్టర్ బి.భవాని, గురువారం తీర్పు చెప్పారు. దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో మండలంలోని నల్లకుంట గ్రామానికి చెందిన మర్లపాటి అరుణకుమార్, సోదెం జగదీష్, కాకా నాగరాజు, ఊకె బాబురావు మద్యం తాగి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డారు. వీరిపై మోటారు వాహన చట్టం సెక్షన్ కింద పోలీసులు కేసులు నమోదు చేసి గురువారం కోర్టులో హాజరుపరిచారు.

కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి.. నిందితులు నలుగురికి ఒక్కొక్కరికి రెండు రోజుల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.1,000 చొప్పున జరిమానా విధించారు. అయితే నిందితులు జరిమానా చెల్లించకపోవడంతో అదనంగా మరో రెండు రోజుల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించారు. దీంతో వీరు మొత్తం నాలుగు రోజుల పాటు జైలు శిక్ష అనుభవించనున్నారు. తీర్పు అనంతరం పోలీసులు నిందితులను సత్తుపల్లి సబ్‌జైలుకు తరలించారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం



# పాల్వంచ

పాల్వంచ సిటీ - పాల్వంచ మండలం

## శ్రీ లలిత కామేశ్వర స్వామి దేవాలయంలో ఛండీ హోమం

– పాల్గొన్న కొత్వాల, కార్పొరేటర్ గుర్రం



**పాల్వంచ, అక్టోబర్ 15(మనం న్యూస్):** శ్రీదేవి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా పాల్వంచ పట్టణ పరిధి, బొల్లోరిగూడెం శ్రీ లలిత కామేశ్వర స్వామి దేవాలయంలో గురువారం శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అవతారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా దేవాలయంలో ఛండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, 47వ డివిజన్ కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు పాల్గొని, హోమం ఎదుట పూజలు చేశారు. ?ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శివలెంక అశ్విని కుమార్, వై. వెంకటేశ్వరరావు, సిపిఐ మాజీ పట్టణ కార్యదర్శి కొమ్మవరపు ఆదాము, ఫారెస్ట్ శంకరన్న, సందు ప్రభాకర్, పుల్లారావు, రాంమోహన్ రెడ్డి, బూసి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో వీధి కుక్కల స్వైర విహారం

- ఒడ్డుగూడెంలో వీధి కుక్కల బీభత్సం
- ఏడుగురిపై విచక్షణారహితంగా దాడి..
- తీవ్ర గాయాలు - సిహెచ్సిలో చికిత్స
- చర్యలు తీసుకోవాలని స్థానికుల వేడుకోలు

**పాల్వంచ, అక్టోబర్ 15(మనం న్యూస్):** పాల్వంచ వ్యాప్తంగా వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఒడ్డుగూడెం ప్రాంతంలో వీధి కుక్కలు రెచ్చిపోయాయి. ఈ ప్రాంతంలో సంచరిస్తున్న పిచ్చి కుక్కలు ఒక్కసారిగా స్థానికులపై బుధవారం విరుచుకుపడ్డాయి. ఈ వరుస దాడిలో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ?అకస్మాత్తుగా వీది కుక్కలు దాడి చేయడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న వారిపై, ఇళ్ల ముందు ఉన్న వారిపై కుక్కలు సామూహికంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. ఈ ఘటనలో గాయపడిన క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు.





కుక్కల దాడిలో గాయపడిన బాధితుల్లో ఒకరి చేతికి, శరీరంపై తీవ్ర గాయాలైన దృశ్యాలు స్థానికంగా భయాందోళనలను రేకెత్తించాయి. పారిశ్రామిక ప్రాంతమైన ?పాల్వంచలో రోజురోజుకూ వీధి కుక్కల బెడద విపరీతంగా పెరిగిపోతోంది. చిన్న పిల్లలు, మహిళలు ఒంటరిగా బయటకు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని స్థానికుల నుండి ఆవేదన వ్యక్తం అవుతోంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి, వీధి కుక్కల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బాధితులకు ప్రభుత్వపరంగా సాయం అందించాలని కోరారు.

## రంగాపురం వద్ద లారీ డ్రైవర్ అనుమానాస్పద మృతి!

- మృతిపై సమగ్ర విచారణకు సోదరుడి ఫిర్యాదు
- జీపీఎస్‌లో లారీ నిలిచినట్లు గుర్తింపు.. ఫోన్ చేసినా స్పందించని డ్రైవర్
- మృతికి గల కారణాలు వెలికితీయాలని పోలీసులకు విజ్ఞప్తి

**పాల్వంచ, అక్టోబర్ 15(మనం న్యూస్):** మండల పరిధి రంగాపురం సమీపంలో లారీ డ్రైవర్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన కలకలం రేపింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన డ్రైవర్ నఖత్ రామ్ (41) మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, ఘటనకు గల అసలు కారణాలను నిగ్గు తేల్చాలని కోరుతూ.. ఆయన సోదరుడు నారాయణ్ రాయ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**లోడుతో బయలుదేరి.. తిరుగు ప్రయాణంలో విషాదం :**

ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని జగదల్‌పూర్‌కు చెందిన నఖత్ రామ్ గత కొన్ని నెలలుగా మోతీలాల్ జైన్‌కు చెందిన లారీలో డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఈ నెల 12న ఎన్ఎండీసీ నగర్‌నార్ నుంచి హెచ్ఆర్ కాయిల్స్ లోడుతో తమిళనాడుకు బయలుదేరిన ఆయన, తిరుగు ప్రయాణంలో ఖాళీ లారీతో జగదల్‌పూర్‌కు వెళ్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

**జీపీఎస్‌లో లారీ నిలిచినట్లు గుర్తింపు :**

పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి రంగాపురం సమీపంలో లారీ చాలాసేపు ఒకేచోట నిలిచిపోయినట్లు జీపీఎస్ ద్వారా యజమాని గుర్తించినట్లు సమాచారం. డ్రైవర్‌కు పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ.. ఎలాంటి స్పందన రాకపోవడంతో ఆందోళనకు గురైన యజమాని, పాల్వంచలోని తన పరిచయస్తులకు సమాచారం అందించినట్లు ఫిర్యాదులో వివరించారు. సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా లారీలో నఖత్ రామ్ మృతిచెంది ఉండటాన్ని గుర్తించారు. ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**మృతికి కారణాలపై విచారణ జరపాలి :**

నఖత్ రామ్ గుండెపోటుతో మృతిచెంది ఉండవచ్చనే అనుమానం ఉన్నప్పటికీ, మరణానికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా నిర్ధారణ కాలేదు. ఈ నేపథ్యంలో అన్ని కోణాల్లో విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని మృతుడి సోదరుడు నారాయణ్ రాయ్ గురువారం పోలీసులను కోరారు. తమ కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మృతిపై అందిన ఫిర్యాదు మేరకు గ్రామీణ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం నివేదిక, పోలీసుల విచారణలో వెల్లడయ్యే వివరాల ఆధారంగా మృతికి గల అసలు కారణాలు తెలియాల్సి ఉంది.

## న్యాయం కోసం పోరాడితే మాపై కేసులా

పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్యానికి ప్రయత్నించిన వైనం

- పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్యాయత్నానికి పాల్పడి, ప్రజా రాకపోకలకు అంతరాయం కలిగించిన ముగ్గురికి రిమాండ్



**ఇల్లందు, అక్టోబర్ 15 (మనం న్యూస్) :** ఇల్లెందు పోలీస్ స్టేషన్ ఎదుట పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకుప్రయత్నించడంతో పాటు, రోడ్డుపై అడ్డంగా నిలబడి ప్రజలరాకపోకలకుఅంతరాయం కలిగించి, పోలీసు సిబ్బంది విధుల నిర్వహణకు ఆటంకం కలిగించిన బండి వెంకటేశ్వర్లు, మద్దెల గోపి, బండిరాజయ్యలపై ఇల్లందు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించిముగ్గురినీపోలీసులు అరెస్టు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, న్యాయస్థానం వారిని రిమాండ్‌కు పంపించింది. సమస్యలు లేదా వివాదాలు తలెత్తినప్పుడు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకుండా, చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని ఇల్లందు పోలీసులుతెలిపారు. ఆత్మహత్యాయత్నం చేస్తామని బెదిరించడం, పెట్రోల్ వంటి ప్రమాదకర పదార్థాలను ఉపయోగించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, రహదారులను దిగ్బంధించి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించడం, పోలీసుల విధుల నిర్వహణకు ఆటంకం కలిగించడం వంటి చర్యలకు పాల్పడరాదని హెచ్చరించారు. ఇలాంటి చర్యల వల్ల ప్రజల భద్రతకు ముప్పు వాటిల్లడమే కాకుండా, ప్రజాశాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరిస్తూ, తమ సమస్యలను చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని పోలీసులు కోరారు.

## పెన్షన్ దరఖాస్తుదారులను పరిశీలించిన సీఈఓ నాగలక్ష్మి



**దుమ్ముగూడెం అక్టోబర్ 15 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత కొద్ది నెలల క్రితం వితంతువులకు వికలాంగులకు ఒంటరి మహిళలకు కొత్త పెన్షన్లు మంజూరు చేయడానికి రంగం సిద్ధం చేయడంతో దుమ్ముగూడెం మండలంలో అనేకమంది పెన్షన్ కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఈ క్రమంలో మూడు దశలలో ఈ పెన్షన్ల కోసం తనకి జరగగా మొదట దశలో గ్రామపంచాయతీ కార్యదర్శి దరఖాస్తుదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఆన్ లైన్ ప్రక్రియ పూర్తి చేయగా రెండవ తనిఖీగా మండలంలో పలువురు గజిటెడ్ అధికారులు తనిఖీ చేశారు. చివరగా జిల్లా పరిషత్ అధికారుల పరిశీలన చేయవలసి ఉండగా గురువారం దుమ్ముగూడెం మండలంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి నాగలక్ష్మి గుర్తించిన దరఖాస్తు దారులను ప్రత్యక్షంగా కలిసి అర్హతలను పరిశీలించారు. సందర్భంగా ముందుగా ఆమె పర్ణశాల గ్రామపంచాయతీలో, అనంతరం చిన్న బండి రేవు, పెద్దనల్లబల్లి, చింతగుప్ప, కొత్తూరు,కమలాపురం, దుమ్ముగూడెం, లక్ష్మి నగరం, ములకపాడు, రేగుబల్లి, రామారావు పేట గ్రామపంచాయతీలో 28 దరఖాస్తుదారులను సీఈఓ నాగలక్ష్మి ప్రత్యక్షంగా కలిసి పరిశీలించారు. సందర్భంగా పర్ణశాల గ్రామపంచాయతీలో దరఖాస్తుదారులైన పూనం తిరుపతమ్మ గృహాన్ని సందర్శించి ఆమె వివరాలను సేకరించి అర్హతను పరిశీలించారు. ఈ సందర్భంగా పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ వాగె ఖాదర్ బాబు తో మాట్లాడుతూ గ్రామ సమాఖ్య భవనాలను త్వరిత గతిన నిర్మాణం చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. పర్ణశాల గ్రామపంచాయతీలో వి బిజీ రాంజీ ఉపాధి పథకంలో నిధులు ఎంత మంజూరు అయ్యాయని సర్పంచిని అడిగి తెలుసుకున్నారు . నిధులను ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తిచేయాలని అన్నారు. పర్ణశాల గ్రామపంచాయతీలు ఏఏ గ్రామాలలో ఉపాధి హామీ పథకం పనులు చేపట్టారని ఎంతమంది కూలీలు పనిలో పాల్గొన్నారు సర్పంచ్ వాగే ఖాదర్ బాబుని అడిగి తెలుసుకున్నారు. దసరా పండుగ అనంతరం కూలీల సంఖ్యను పెంచాలని నిర్దేశించిన సమయంలో నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేయాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఆమె వెంట ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శి యు డి సి రఘు, జూనియర్ అసిస్టెంట్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లెపూల వాగుకు గోదావరి జలాలు మళ్లింపు

- జలసిరులు కురిపించే ప్రజానాయకుడు మంత్రి తుమ్మల
- ముమ్మరంగా మొదలైన సీతారామ కాలువ పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న దమ్మపేట మండల రైతులు



**దమ్మపేట, అక్టోబర్ 15(మనం న్యూస్):** మంత్రి తుమ్మల కృషితో సత్తుపల్లి మండలం బేతుపల్లి చెరువుకు గోదావరి జలాలు అందించాల్సిన సీతారామ ప్రాజెక్టు పరిధి కాలవ పనులకు ఈఎట్టికెలకు మోక్షం లభించింది. సుమారు 1.7 కిలోమీటర్ల మేర కాల్వ నిర్మాణానికి 74 ఎకరాలు భూమి అవసరం కాదా 52 ఎకరాలు సంబంధించి రైతులు కోర్టును ఆశ్రయించినారు. దీంతో ఆరు నెలలుగా పనులకు బ్రేక్ పడింది. పరిహారం విషయంలో పలుమార్లు చర్చించి ప్రభుత్వం నుంచి హామీ ఇప్పించి కేసులో ఉపసంహరణకు ప్రయత్నించడంతో మళ్లీ పనుల్లో కదలిక వచ్చింది.



దీంతో దమ్మపేట మండలం నాగుపల్లి 40.3 కిలోమీటర్ల వద్ద నిలిచిపోయిన సీతారామ కాలవ పనులు బుధవారం మొదలయ్యాయి ఒకే సారి 9 ప్రోక్లైన్లతో రెండు వైపులా నుంచి పనులు ఏ పడుతుండగా. ఒక నెలలోగా కాలవ నిర్మాణం పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నారు. 40.3 కిలోమీటర్ల వద్ద సాగుతున్న కాలువ నిర్మాణ పనులు 400 క్యూసెక్కులు 24 గంటలు పడుతుందని బేతపల్లి చెరువుకు 400 క్యూసెక్కుల గోదావరి జలాలు విడుదల చేస్తే 42 కిలోమీటర్ల ప్రయాణించి 24 గంటల్లో చేరుకునేలా కాలువను డిజైన్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం బీ జీ కొత్తూరు. పంపు హౌస్ వద్ద నీరు విడుదల చేస్తే ములకలపల్లి మండలం వీ కే రామవరం (పూసు గూడెం) కమలాపురం పంప్ హౌస్ మీదుగా తొట్టి పంపు డెలివరీ సిస్టం నుంచి యాతాలకుంట టెన్నల్ బుగ్గపాడు నాగుపల్లి వద్ద బేతుపల్లి బ్రాంచ్ కెనాల్ క్రాస్ రెగ్యులేటరీ శ్రీరాంపురం చెరువు అలుగు పోసుకొని ముసలి బంధం ఆసన్న గూడెం, మల్లెపూల వాగు మీదుగా గోదావరి జలాలు బేతపల్లి చెరువుకు చేరతాయి ఇప్పటికే మార్గమధ్యలో అవసరమైన రెగ్యులేటరీ తూము నిర్మాణం కూడా పూర్తయింది.



**సత్తుపల్లి వేంసూరు మండలాలకు గోదావరి జలాలు :**

గోదావరి జలాలు బేటి పెల్లి చెరువుకు చేరితే సత్తుపల్లి వేంసూరు మండలాల్లో జలకడ సంతరించుకుంటుశీది. బేతుపల్లి ప్రత్యామ్నాయ కాలవ ద్వారా వేంసూరు మండలం లోని. 46 చెరువులకు గాను పదివేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుంది. సత్తుపల్లి మండలం బేతుపల్లి చెరువు కుడి ఎడమ కాలువలతో రామానగరం, తాళ్లమడ, బేతుపల్లి, కిష్టాపురం, నారాయణపురం, తుంబూరు, గ్రామాల్లో అధికారికంగా 48 ఎకరాలకు అనధికారికంగా మరో 6000 ఎకరాలకు సాగునీటి కష్టాలు తీరఉన్నాయి. ఓ సీతారామ కాలువతో గోదావరి జలాలతో చెవులు నింపుతూ మరోవైపు వేతుపల్లి ద్వారా సాగునీరు డిశ్చార్జ్ చేసేలా డిజైన్ చేశారు.

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ప్రత్యక్ష పర్యవేక్షణ :**

డిసెంబర్ వరకు మాత్రమే గోదావరిలో నీరు అందుబాటులో ఉండే అవకాశం ఉంది దీంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చొరవ తీసుకొని రైతులకు మెరుగైన పరిహారం అందించాలని సీఎం రేవంత్ రెడ్డితో చర్చించారు. ఫలితంగా రైతులకు కోర్టు కేసులు ఉపసంహరణ కు అంగీకరించటంతో 1.7 కిలోమీటర్ల మేర కాలవ నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయి. ఈ క్రమంలో నవంబర్ నేలాఖరుకల్లా కాలవ నిర్మాణం పూర్తి చేసి గోదావరి జలాలను బేతుపల్లి చెరువుకు తరలించే లక్ష్యంతో ఉన్నట్లు చెబుతున్నారు. గోదావరి జరాలు చేరితే ఈ ప్రాంతంలో భూగర్భ జలాలే ప్రకటమే గాక ఆయకట్టులో పంటల సాగు సాఫీగా సాగుతుంది.

# బీటీ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి

**ములకలపల్లి, అక్టోబర్ 15 (మనం న్యూస్)** : ములకలపల్లి: మండలంలోని ముత్యాలంపాడు బీటీ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు ఎస్కే ఉమర్ డిమాండ్ చేశారు. ముత్యాలంపాడు వాగుపై వంతెన నిర్మాణం పూర్తయి ఏడాది గడుస్తున్నా, ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డు నుంచి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్కే ఉమర్ మాట్లాడుతూ.. వంతెన నిర్మాణం అనంతరం రోడ్డు స్థాయికి అనుగుణంగా బీటీ రోడ్డు నిర్మించేందుకు పాత రోడ్డును తొలగించి, కొత్త రోడ్డు నిర్మాణానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి నిధులు మంజూరు చేసినప్పటికీ కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. రోడ్డు మొత్తం కంకర తేలడంతో వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారని, దుమ్ము, ధూళితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రహదారిపై నిత్యం వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటాయని, ముత్యాలంపాడు, రాచన్నగూడెం గ్రామపంచాయతీల పరిధిలోని ఏడు గ్రామాల ప్రజలు ఈ రహదారిపై ఆధారపడి ప్రయాణాలు సాగిస్తున్నారని తెలిపారు. అయినప్పటికీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయకపోవడం వల్ల గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కుంజా కృష్ణ మాట్లాడుతూ.. ముత్యాలంపాడు వంతెన నిర్మాణ పనులు




ప్రారంభించిన అనంతరం చాపరాలపల్లి పంచాయతీ పరిధిలోని కుమ్మరిపాడు వంతెన పనులు చేపట్టి పూర్తి చేసి ప్రారంభోత్సవం కూడా నిర్వహించారని గుర్తుచేశారు. అయితే ముత్యాలంపాడు రోడ్డు విషయంలో మాత్రం ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. గిరిజన గ్రామాల ప్రజలు అడిగేవారు ఎవరూ ఉండరనే ఉద్దేశంతోనే పనులను నిర్లక్ష్యం చేస్తున్నారనే అనుమానం కలుగుతోందని అన్నారు. గిరిజన, గిరిజనేతర ప్రాంతాల విషయంలో కాంట్రాక్టర్లు వేర్వేరుగా వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చొరవ తీసుకుని ముత్యాలంపాడు బీటీ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఈసం వెంకన్న, ఇంటిక లక్ష్మి, మడివి సీతారాములు, ఊకే వెంకటేష్, ముత్యాలరావు, మడకం లలిత, అడపా పద్మ, మడివి నాగలక్ష్మి, సరోజిని, బొర్రా నాగమణి, ఈసం పున్నమ్మ, మడివి లక్ష్మి, రుక్మిణి, మడకం వెంకటలక్ష్మి, మీడియం కమల గ్రామస్తులు పాల్గొన్నారు,

మనం
జనం కోసం అక్షర యజ్ఞం




# అశ్వారావుపేట

అశ్వారావుపేట - దమ్మపేట - అన్నపురెడ్డిపల్లి - చంద్రుగొండ - ములకలపల్లి



## పల్లెల్లో అంబరాన్నంటిన బతుకమ్మ వేడుకలు!

- మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన కాసాని పద్మ,
- డాక్టర్ ఉదయజ్యోతి



**అశ్వారావుపేట, అక్టోబర్ 15(మనం న్యూస్):** పూల సిరుల పండుగ.. అచ్చమైన తెలుగు ఆడపడుచుల సంబురం బతుకమ్మ వేడుకలు పల్లెల్లో వైభవంగా సాగాయి. ఈ పండుగ శోభను ఇనుమడింపజేస్తూ, బిఆర్ఎస్ నాయకురాలు కాసాని నాగ శేషా పద్మ మరియు కౌన్సిలర్ డాక్టర్ ఉదయజ్యోతి పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. వివిధ ప్రాంతాల్లో ఘనంగా జరుగుతున్న బతుకమ్మ వేడుకల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న వారు, మహిళలతో కలిసి ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా తిరుమలకుంట పంచాయతీ పరిధిలోని తిరుమలకుంట, పాకలగూడెం, తొగ్గూడెం గ్రామాలతో పాటు రెడ్డిగూడెం పంచాయతీ పరిధిలోని బండారుగుంపు, పెద్దరెడ్డిగూడెం గ్రామాలను వారు సందర్శించారు. అక్కడ గ్రామస్థుల మధ్య ఉత్సాహంగా గడుపుతూ, మహిళలతో కలిసి ఆత్మీయంగా బతుకమ్మ ఆడారు. వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మను అందంగా అలంకరించి, సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలను ఈ సందర్భంగా వారు అభినందించారు. బతుకమ్మలను వేడుకలకు తీసుకొచ్చిన మహిళలకు ఆడపడుచుల కానుకగా ప్రత్యేక బహుమతులను అందజేశారు. మహిళలతో ఆత్మీయంగా మమేకమై వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ, వారి పండుగ ఆనందంలో పూర్తిగా భాగస్వాములయ్యారు.

## దశదినకర్మలో పాల్గొన్న తాటి





**ములకలపల్లి, అక్టోబర్ 15 (మనం న్యూస్)** : ములకలపల్లి మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో పోడియం వెంకటేశ్వర్లు దశదినకర్మ కార్యక్రమంలో అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్,తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోడియం వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం డప్పు కళాకారులతో కలిసి తాటి వెంకటేశ్వర్లు డప్పు వాయించారు. ఈ కార్యక్రమంలో తాటి రాజారావు, కుంజ జగన్నాథం, మడివి రాంబాబు, కుంజా రాంబాబు, కుంజా రాజారావు, తాటి రంగన్న, తాటి రవి,తాటి భద్రం,మడకం నవీన్ పోడియం వీరనాగు, తదితరులు పాల్గొన్నారు.

మనం
మనం కోసం అక్షర యజ్ఞం..



# భద్రాచలం

భద్రాచలం - దుమ్ముగూడెం

## న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి

**-నాలుగో రోజుకు చేరిన గోండ్వానా సంక్షేమ పరిషత్ రిలే నిరాహార దీక్షలు**




**భద్రాచలం, అక్టోబర్ 15( మనం న్యూస్ ) :** భద్రాచలం కేంద్రంగా ప్రభుత్వ న్యాయ కళాశాల (లా కాలేజ్) మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక ఐటీడీఏ ధర్నా చౌక్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి నాలుగో రోజుకు చేరాయి.?ఈ దీక్షా శిబిరాన్ని భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ దొర సందర్శించి సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రాచలంలో న్యాయ కళాశాల ఏర్పాటు కోసం గోండ్వానా సంక్షేమ పరిషత్ చేస్తున్న న్యాయబద్ధమైన పోరాటానికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. నేటి సమాజంలో జరుగుతున్న దోపిడీ వ్యవస్థను ఎదుర్కొనేందుకు, క్రిమినల్ ప్రొవిజన్లు తదితర చట్టపరమైన అంశాలపై పట్టు సాధించేందుకు న్యాయ విద్య ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఆదివాసీ యువత న్యాయశాస్త్ర విద్యను అభ్యసించి, భవిష్యత్ తరాలకు ఆదివాసీ హక్కులు, చట్టాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సొందె వీరయ్య, పాయం సత్యనారాయణ, ముక్తి జనార్దన్ రావు, పాయం సన్యాసి, సోడి వెంకటేశ్వరరావు, సుబ్బయ్య, గుండి మల్లయ్య, సోయం గణేష్, మడకం భీమా, మడకం రాజా, నూప దేవ, వెట్టి అయిత, మడకం దేవా తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యత గల ధాన్యాలను కొనుగోలు చేయాలి

**- జిసిసి డిఎం రామనందం**

**భద్రాచలం ఐటిడిఏ ,అక్టోబర్ 15( మనం న్యూస్ ):** ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే వరి ధాన్యాలను నాణ్యత ,తేమశాతం తడిసిన ధాన్యమును కాకుండా పూర్తిస్థాయిలో టెక్నికల్ పరంగా చెక్ చేసిన తర్వాతనే కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు రైతుల నుండి తీసుకోవాలని డిఎంజిసిసి రామానందం సంబంధిత ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు సూచించారు. గురువారం నాడు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సివిల్ సప్లై శాఖ నుండి జిసిసి మేనేజర్లు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు వరి ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు, చేయవలసిన కార్యాచరణపై నిర్వహించిన ఒకరోజు శిక్షణలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిసిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఆ కేంద్రాల పరిధిలోని రైతులు వారి ధాన్యమును అమ్ముకానికి తీసుకువచ్చినప్పుడు ధాన్యమును పూర్తిస్థాయిలో పరిశీలించాలని, తడిసిన ధాన్యమును పొరపాటున కూడా కొనుగోలు చేయకూడదని, టెక్నికల్ పరంగా అన్ని విధాల చెక్ చేసిన తర్వాత కొనుగోలు చేసి జాగ్రత్తగా భద్రపరచాలని కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు సూచించారు. అనంతరం సివిల్ సప్లై టెక్నికల్ ఇంచార్జ్ సతీష్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకొచ్చిన వెంటనే,వరి ధాన్యం తేమ శాతం అలాగే తడిసింది లేనిది పూర్తిస్థాయిలో గమనించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే వరి ధాన్యాన్ని టెక్నికల్ పరంగా ఏ విధంగా పరిశీలిం చాలో పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిసిసి మేనేజర్లు సమ్మయ్య, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల 30 మంది ఇన్చార్జీలు జిసిసి సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఐదో రోజు బతుకమ్మ సంబరాలు

**- వేడుకల్లో డిఎస్పి అరుణ్ కుమార్, భోగాల శ్రీనివాస్ రెడ్డి**

**భద్రాచలం, అక్టోబర్ 15( మనం న్యూస్ ):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు భద్రాచలం మెడికల్ కాలనీలో ఐదవ రోజు వైభవంగా కొనసాగుతున్నాయి. కాలనీ మహిళా మణుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ, ఆటలాడుతూ సందడి చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి దంపతులు, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్, పట్టణ ఎస్ఐ సతీష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ పూలతో బతుకమ్మలను పేర్చి జరుపుకునే ఈ పండుగ మహిళల్లో ఐక్యతను, ఆత్మీయతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు.



రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బతుకమ్మ పాటలతో మెడికల్ కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు తెలిపారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో ప్రజల భద్రత మరింత బలోపేతం

**- డిఎస్‌పి అరుణ్ కుమార్**







**దుమ్ముగూడెం అక్టోబర్ 15 (మనం న్యూస్ ):** కెమెరాలు ఏర్పాటు ద్వారా ప్రజల భద్రత మరింత బలోపేతం భద్రాచలం డి.ఎస్.పి అరుణ్ కుమార్ అన్నారు. గురువారం దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పర్యవేక్షణ వ్యవస్థను ప్రారంభించారు. దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీనగర్, ములకపాడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పోలీస్ స్టేషన్ నుంచే పర్యవేక్షించే విధంగా ఈ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలను ఎప్పటికప్పుడు గమనించేందుకు, నేరాల నియంత్రణకు, నేరాల ఛేదనకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా శాంతిభద్రతల పరిరక్షణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టవచ్చని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థికంగా సహకరించిన వ్యాపారులను ఈ సందర్భంగా డీఎస్పీ సన్మానించి అభినందించారు. ప్రజల భద్రత కోసం పోలీసులకు సహకరిస్తూ, గ్రామాల్లో నేరాల నివారణకు ప్రజలు, వ్యాపారులు భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. అనంతరం దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, పరిసరాల ను పరిశీలించి, విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య, ఎస్ఐ జగన్మోహన్ చారి, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోడు సాగుదారులకు న్యాయం చేయాలి

**ఆదివాసీ సంక్షేమ పరిషత్ డిమాండ్**

**భద్రాచలం, అక్టోబర్ 15 (మనం న్యూస్):** అటవీ భూములను నమ్ముకుని జీవిస్తున్న నిరుపేద ఆదివాసీ పోడు రైతులకు న్యాయం చేయాలని, ఫారెస్ట్ అధికారుల వేధింపులను అరికట్టాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం (అక్టోబర్ 15) భద్రాచలం ఐటీడీఏ వద్ద పరిషత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సొందె మల్లుదొర మాట్లాడుతూ బూర్గంపాడు మండలం, కృష్ణసాగర్ బీట్ పాలవాగు గ్రామ సమీపంలో 2014 నుంచి భూమిలేని నిరుపేద ఆదివాసీలు పోడు కొట్టి సాగు చేసుకుంటున్నా రని తెలిపారు. అయితే అటవీ అధికారులు దౌర్జన్యంగా అమాయక ఆదివాసీ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు భూముల్లోకి రానివ్వకుండా అడ్డుకోవడమే కాకుండా, తప్పుడు కేసులు పెడతామని బెదిరింపులకు దిగుతున్నారని మండిపడ్డారు. ఈ వివాదంపై హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు సైతం అటవీ భూమి ఆదివాసీలకే చెందాలని స్పష్టం చేస్తున్నాయని, అలాగే బూర్గంపాడు మండల తహసీల్దార్ ఇచ్చిన నివేదికను కూడా అధికారులు పరిగణనలోకి తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. 2006 అటవీ హక్కుల చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఫారెస్ట్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఐటీడీఏ పీవో జోక్యం చేసుకుని పోడు సాగు చేసుకుంటున్న 50 మంది ఆదివాసీ రైతులకు వెంటనే హక్కు పత్రాలు కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ నాయకులు పాయం సన్యాసి, సోయం గణేష్‌లతో పాటు పెద్ద సంఖ్యలో ఆదివాసీ పోడు రైతులు పాల్గొన్నారు.



# ఉపాధి పనులను వేగవంతం చేయండి

- ఎక్కువ మంది కూలీలకు పనులను కల్పించాలి
- ఫించన్ల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరించండి
- జిల్లా పరిషత్ సిఈవో నాగలక్ష్మి






**చర్ల, అక్టోబర్ 15 (మనం న్యూస్) :** వివిజి రాంజీ ఉపాధి పనులను వేగవంతం చేయాలని భద్రాద్రి జిల్లా పరిషత్ సిఈవో బొగ్గుల నాగలక్ష్మి అదికారులను ఆదేసించారు. గురువారం ఆమె మండలంలోని బోదనెల్లి, పులిగుండాల గ్రామంలో జరుగుతున్న ఫారంఫాండ్, ఎవెన్యూ ప్లాంటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాదిహామీ పనులను వేగవంతం చేయాలని ఆదేసించారు. ప్రతి హ్యాబిటేషన్ లో రోజుకు కనీసం 40 మంది లేదా అంతకంటే ఎక్కువ మందికి కూలీలకు పనులు కల్పించాలని సూచించారు. వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నందున వ్యవసాయం లేని గ్రామాలలో పనులు చేపట్టాలని అన్నారు. అనంతరం ప్రభుత్వం త్వరలో మంజూరు చేయనున్న చేయూత ఫించన్ల వెరిఫికేషన్ లో పాల్గొన్నారు. పులిగుండాల, ఆర్ కొత్తగూడెం, తిప్పాపురం, లింగాపురం గ్రామాలలో పలువురు లబ్దిదారులను కలిసి వివరాలను సేకరించారు. ఫించన్ లబ్దిదారుల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. అర్హులయిన లబ్దిదారులకు ఫించన్లు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అదికారి సూర్యనారాయణ మూర్తి, ఈజిఎస్ ఏపివో సాంబశివరావు, సర్పంచ్ లు సోడి లక్ష్మి, నూప సునీత, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# భద్రాచలం--వెంకటాపురం బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

- గుంతల రహదారులతో ఇబ్బందులు
- పాలకుల నిర్లక్ష్యానికి రహదారే నిదర్శనం
- సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

**చర్ల, అక్టోబర్ 15 (మనం న్యూస్) :** భద్రాచలం నుంచి వెంకటాపురం వరకు అస్తవ్యస్తంగా మారిన బీటీ రహదారిని తక్షణమే పునర్నిర్మించాలని సీపీఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక బిఎస్ రామయ్య భవన్లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చా రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గిరిజన ప్రాంత ప్రజల రవాణా కష్టాలను పట్టించుకోకుండా పాలకులు నిద్రావస్థలో వ్యవహరించడం దారుణమని మండిపడ్డారు. రహదారుల అభివృద్ధిపై గొప్పలు చెప్పుకోవడం కాదని, క్షేత్రస్థాయిలో ప్రజలకు కనీస రవాణా సౌకర్యాలు కల్పించాలని హితవు పలికారు. భద్రాచలం--వెంకటాపురం మార్గంలో రహదారి పరిస్థితి అధ్వానంగా మారితే ప్రజలు ఎలా ప్రయాణించాలని ఆయన ప్రశ్నించారు. గుంతలమయమైన రహదారులపై నిత్యం ప్రయాణించే వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర వైద్యం కోసం వెళ్లేవారికి, విద్యార్థులకు, నిత్యం రాకపోకలు సాగించే ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై నిర్లక్ష్యం ఎందుకని నిలదీశారు. ప్రజల నుంచి పన్నులు వసూలు చేస్తున్న ప్రభుత్వాలు, అదే ప్రజలకు కనీస రహదారి సౌకర్యం కల్పించడంలో విఫలమవుతున్నాయని మండి పడ్డారు. రహదారుల దుస్థితి అధికారులకు, ప్రజాప్రతినిధులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రజలు ప్రమాదాల అంచున ప్రయాణించాల్సిందేనా అని నిలదీశారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన చేయడం తగదని, సంబంధిత అధికారులు తక్షణమే



స్పందించి నాణ్యతా ప్రమాణాలతో బీటీ రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. హామీలు కాదని చేతల్లో అభివృద్ధి కావాలని, గిరిజన ప్రాంతాలలో రహదారుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేసారు. వెంటనే నిధులు కేటాయించి పనులను వేగవంతం చేయాలని కోరారు. భద్రాచలం నుంచి వెంకటాపురం వరకు రహదారిని పూర్తిస్థాయిలో పునర్నిర్మించి ప్రజల ప్రయాణ కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల సహనాన్ని పరీక్షించకుండా తక్షణ చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో ప్రజల తరఫున సీపీఎం పార్టీ పోరాటాన్ని ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, కే బ్రహ్మాచారి, సిఐటియు నాయకురాలు గిరిగాని పద్మ, సీనియర్ నాయకులు చింతూరి వెంకట్రావు, మండల కమిటీ సభ్యులు దొడ్డి హరినాగ వర్మ, భీమ గోని నవీన్, సాంబ తదితరులు ఉన్నారు.

# భద్రమ్మకు ఘన నివాళులర్పించిన సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా

**చర్ల, అక్టోబర్ 15 (మనం న్యూస్) :**



సిపిఎం మండల కమిటీ సభ్యురాలు పొడుపుగంటి సమ్మక్క మాతృమూర్తి పాయం భద్రమ్మ చిత్రపటానికిసిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు, అనారోగ్యంతో మృతి చెందిన పాయం భద్రమ్మ వర్దంతిలో మచ్చ వెంకటేశ్వర్లు, సిపిఎం సీనియర్ నాయకులు చింతూరు వెంకట్రావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మచారి, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యురాలు జి.పద్మ, మండల కమిటీ సభ్యురాలు పి.సమ్మక్కమండల కమిటీ సభ్యులు బి.నవీన్, షారోని, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మనం



# చర్ల

చర్ల మేజర్ పంచాయతీ - చర్ల మండలం

# లలితా త్రిపుర సుందరీదేవి అవతారంలో అమ్మవారు











**చర్ల, అక్టోబర్ 15 (మనం న్యూస్) :** శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా గురువారం అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు .త్రిపుర సుందరి అంటే ముల్లోకాలలో అందమైన తల్లి అని అర్థం. ఈ తల్లినే రాజరాజేశ్వరి, షోడశి అని కూడా పిలుస్తారు. సకల సంపదలకు, సౌభాగ్యానికి, జ్ఞానానికి అధిదేవతగా ఈ అమ్మవారిని భక్తులు కొలుస్తారు. గురువారం ఉదయం నుండే త్రికూట దేవాలయం, శ్రీ కనకదుర్గమ్మ ఆలయం, శ్రీ బండాలమ్మతల్లి ఆలయం, శివాలయం, లారీ ఓనర్స్ అసోసియేషన్, గొల్లకట్టవీది, సాలెబజార్, అంబేద్కర్ సెంటర్, మొగల్లపల్లి రామాలయం, కదునూరు ఆలయాలలో ప్రత్యేక అభిషేకాలు, లలితా సహస్రనామ పారాయణం, కుంకుమార్చనలను పురోహితులు ఘనంగా జరిపించారు. అమ్మవారిని పట్టు చీర, పువ్వులు, ఆభరణాలతో మహా లక్ష్మీదేవిలా అలంకరించారు. చిరునవ్వు చిందిస్తూ, అభయ హస్తంతో దర్శనమిస్తున్న అమ్మవారిని చూడటానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. లలితా త్రిపుర సుందరి దేవిని దర్శించుకుంటే వివాహ దోషాలు తొలగిపోయి, సౌభాగ్యం, సంతాన సౌఖ్యం కలుగుతుందని, కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆయా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శ్రీకనకదుర్గమ్మ ఆలయంలో పలువురు భక్తులు అమ్మవారికి చీరలను సమర్పించారు.

మనం



# ఇల్లందు

ఇల్లందు మున్సిపాలిటీ - ఇల్లందు మండలం - టేకులపల్లి - కామేపల్లి

## పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం....

**- ప్రమాదంలో గాయపడిన బాలుడికి 2002--2003 ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం**

**టేకులపల్లి,అక్టోబర్ 15(మనం న్యూస్):** టేకులపల్లి మండలం లో ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2002--2003 ఎస్ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు.టేకులపల్లి మండలం, బేతంపూడి గ్రామపంచాయతీ పరిధిలోని వెంకట్యతండాలో ఇటీవల జరిగిన ప్రమాదంలో నలుగురు గాయపడగా, వారిలో ఆంగోత్ ధ్రువన్ తీవ్రంగా గాయపడ్డాడు.ఈ ఘటన గురించి తెలుసుకున్న పూర్వ విద్యార్థులు బాధిత కుటుంబానికి తమ వంతు సహాయం అందించాలని నిర్ణయించుకున్నారు.మిత్రులు వంశీ, ఇస్లావత్ రవి ఆధ్వర్యంలో, ధ్రువన్ తల్లి అంగోత్ గీతకు ఫోన్‌పే ద్వారా రూ.30,000 వరకు ఆర్థిక సహాయం అందించారు. ధ్రువన్ త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని వారు ఆకాంక్షించారు.ఆపదలో ఉన్నవారికి కుల,మత,ప్రాంత, వ్యక్తిగత పరిచయాలతో సంబంధం లేకుండా మానవతా దృక్పథంతో సహాయం చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.తమ బ్యాచ్‌కు సంబంధం లేని కుటుంబం ఆపదలో ఉందని తెలుసుకొని, మానవత్వంతో స్పందించి ఆర్థిక సహాయం అందించిన 2002--2003 ఎస్ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సేవాభావం ప్రశంసనీయం. కష్టకాలంలో బాధితులకు అండగా నిలవడమే నిజమైన మానవత్వమని వారు చాటిచెప్పారు.

## దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో 24 ఏరియా లో ఘనంగా శివ పార్వతుల కళ్యాణం..

**ఇల్లందు,అక్టోబర్ 15 (మనం న్యూస్) :** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 24 ఏరియాలో ఏర్పాటు చేసిన శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల మండపం వద్ద గురువారం సాయంత్రం శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి కనకదుర్గ ఐదో రోజు శ్రీ లలితా త్రిపురసుందరి దేవిఅవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుశీది. ఇది ఇలా ఉండగా 6 వ రోజు సరస్వతీదేవి అవతారంలో



భక్తులకు దర్శనమివ్వనున్నారు. సందర్భంగా విద్యార్థులకు సర్వవతిపూజనిర్వహించనున్నట్లు పూజారి విజయభాస్కర్ తెలిపారు. సాయంత్రం సహస్ర పూజా కార్యక్రమం సైతం నిర్వహించనున్నారు. ఈ రెండు కార్యక్రమాలకి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి.



## మెరిట్ ఉన్నా దరఖాస్తు తిరస్కరణ

**- మెరిట్ తక్కువున్నా ఎంపిక**

**- ఉన్నతాధికారులు స్పందించి అర్హులకు న్యాయం చేయాలి : అభ్యర్థి సరిత డిమాండ్**

**ఇల్లందు, అక్టోబర్ 15, (మనం న్యూస్) :** ఇల్లందు ప్రెస్ క్లబ్లో గురువారం ఇల్లందు సబ్ జైల్ బస్తి ఏరియా నివాసి సరిత ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సరిత, మాట్లాడుతూ అంగన్వాడీ పోస్టుల భర్తీలో తనకు అన్యాయం జరిగిందని తన దరఖాస్తునుఉద్దేశపూర్వకంగానే తిరస్కరించారని సరిత ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అంగన్వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడంతో పట్టణంలోని సబ్ జైల్ బస్తీ,లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టుకు దరఖాస్తు చేసుకున్నాననిఆమెవి వరించారు.పెళ్లయినప్పటినుండి సబ్ జైల్ బస్తిలోని మా అమ్మ ఇంట్లోనే ఉంటున్నామని ఓటు హక్కు సబ్ జైల్ బస్తీలోనే ఉన్నదని ఆధార్ కార్డు సబ్జెక్టు అడ్రస్ తోనే ఉందని వివరించారు. తన భర్త కూడా తనతోనే ఉంటూ రోజువారి కూలి పనులకు వెళ్తున్నాడని తెలిపారు. అయితేపట్టణంలోని స్టాలిన్ నగర్, కు చెందిన మరో మహిళ అభ్యర్థి సబ్ జైల్ బస్తీలోని పోస్ట్ కు దరఖాస్తు చేసుకున్నదని



నిబంధనలకు నీళ్లు వదిలి ఆమెను ఎంపిక చేయడం దారుణం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎంపికైన అభ్యర్థి కంటే తాను మెరిట్‌లో ముందున్నప్పటికీ తనదరఖాస్తునుతిరస్కరించారని ఆరోపించారు. అధికారులు కోరినంత డబ్బులు ఇవ్వకపోవడమే తనకు అన్యాయం జరగడానికి కారణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.తనకు జరిగిన అన్యాయంపై న్యాయపోరాటం చేస్తానని సరిత స్పష్టం చేశారు. ఈవ్యవహారంపైఉన్నతాధికారులు స్పందించి, ఎంపిక ప్రక్రియను సమగ్రంగా పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలని కోరారు.

## దేవీ నవరాత్రుల సందర్భంగా ఘనంగా అన్న ప్రసాద వితరణ

**- 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య ఆధ్వర్యంలో 3 వేల మంది భక్తులకు అన్నప్రసాదం**

**- కరెంట్ ఆఫీస్ ఏరియాలో వల్లాల మంగమ్మ నరసయ్య ఆధ్వర్యంలో 3 వేల మందికి అన్నదానం**

**ఇల్లందు, అక్టోబర్ 15 (మనం న్యూస్) :** ఇల్లందు పదమూడో వార్డులో గురువారం దేవీ నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని ఆర్ఆర్ కాలనీలో వార్డు కౌన్సిలర్





దండు సారయ్య, ఆధ్వర్యంలో అన్న మహా ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఇల్లందు పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి 3,000 మందికి పైగా భక్తులు, ప్రజలు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ మెగా అన్నదానకా ర్యక్రమాన్ని ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డా కిరణ్







మిత్ర, వైస్ చైర్‌పర్సన్ పెండ్యాల రాజు, మున్సిపల్ కమిషనర్,సందీప్, ప్రారంభించారు. దేవీ నవరాత్రుల సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం అందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో అన్నప్రసాదాన్ని స్వీకరించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనడంతో ఆర్ఆర్ కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు సైదుమియా, అజ్మీర వంశీ, మెరుగు కార్తీక్, మొగిలి లక్ష్మి, పాబోలు స్వాతి, పింగళి అనున్య, నీలపు రమేష్, నాయకులు గందే సదానందం,



ఈశ్వర్, సుదర్శన్ కోరి, బీఆర్ఎస్ నాయకుడు పాబోలు మణి కిరణ్, పింగళి నరేష్‌తో పాటు పలువురు ప్రజాప్రతి నిధులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు. దేవీ నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన ఈ మెగా అన్నదాన కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా విజయవంత మైంది. ఇదే తరుణంలో కరెంట్ ఆఫీస్ ఏరియాలోని శరన్నవ రాత్రుల ఉత్సవాల్లో భాగంగా గురువారం సుజమల్ల పంచాయతీ సర్పంచ్ వల్లాల మంగమ్మ నరసయ్య ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండపంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు గత ఐదు రోజులుగా నిత్య పూజలు అందుకుంటున్న మండపంలో గురువారం అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి భక్తులు వేలాది వేలాదిమంది అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు ఈ సందర్భంగా నిర్వాహకులు వల్లాల మంగమ్మ నరసయ్యలు మాట్లాడుతూ గత కొన్ని నీళ్లుగా అమ్మవారి నవరాత్రులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని అమ్మవారి కృప వల్ల భక్తులకు అలా ప్రసాద మహా కార్యక్రమాన్ని నిర్వహించామని ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారని ఆనందం వ్యక్తం చేశారు.

మనం



# మణుగూరు



## మణుగూరు పీహెచ్‌సీలో గర్భిణులకు ఆరోగ్య అవగాహన

**- గర్భిణులకు వైద్య పరీక్షలు.. తల్లి, శిశువు ఆరోగ్య పరిరక్షణపై సూచనలు**

**- ఆసుపత్రిలోనే ప్రసవం.. సమతుల ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన**

**మణుగూరు, అక్టోబర్ 15(మనం న్యూస్):** మణుగూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు డాక్టర్ ఉమాదేవి సమక్షంలో బుధవారం గర్భిణుల కోసం గర్భస్థ శిశు సంరక్షణ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు అవసరమైన వైద్య పరీక్షలు, రక్తపరీక్షలు నిర్వహించి, తల్లి మరియు శిశువు ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. గర్భధారణ సమయంలో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, వైద్యుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సాధారణ ప్రసవానికి అనుకూలమైన తేలికపాటి వ్యాయామాలు, పోషక విలువలతో కూడిన సమతుల ఆహారం తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. గర్భిణులు తగిన జాగ్రత్తలు పాటిస్తూ, సురక్షితమైన ప్రసవం కోసం ఆసుపత్రిలోనే ప్రసవం చేయించుకోవాలని సూచించారు. అనంతరం ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా చేతులను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల అనేక వ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చని వైద్య సిబ్బంది వివరించారు. ముఖ్యంగా భోజనానికి ముందు, మరుగుదొడ్డి వినియోగించిన తర్వాత సబ్బుతో చేతులను సరైన పద్ధతిలో కడుక్కోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొని గర్భిణులకు ఆరోగ్య పరిరక్షణ, సురక్షిత ప్రసవం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.



## జవహర్ బాల్ మంచ్ జిల్లా ఛైర్మన్‌గా పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి

**- భావి తరాల ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేయాలి: రాష్ట్ర ఛైర్మన్ మామిడి రిషికేష్ రెడ్డి**

**బూర్గంపహాడ్ అక్టోబర్ 15 (మనం న్యూస్) :** జవాహర్ బాల్ మంచ్ (జేబీఎం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రొబేషనరీ ఛైర్మన్‌గా సారపాకకు చెందిన పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. ఈ నియామకానికి జవాహర్ బాల్ మంచ్ జాతీయ సమన్వయకర్త ఆమోదం తెలిపినట్లు సంస్థ తెలంగాణ రాష్ట్ర ఛైర్మన్, న్యాయవాది మామిడి రిషికేష్ రెడ్డి అధికారిక ఉత్తర్వుల ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డికి రాష్ట్ర ఛైర్మన్ మామిడి రిషికేష్ రెడ్డి అభినందనలు తెలిపారు. భారత రాజ్యాంగ పరిరక్షణతోపాటు జవాహర్ బాల్ మంచ్, కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భావి తరాలైన చిన్నారులకు మెరుగైన, ఉజ్వల భవిష్యత్తును అందించేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. జిల్లా ఛైర్మన్‌గా నియమితులైన పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డికి జవాహర్ బాల్ మంచ్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు శు



భాకాంక్షలు తెలిపారు.

## కామాక్షి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

**సారపాక వర్తక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు : 2 వేల మందికి అన్నప్రసాద వితరణ**

**బూర్గంపహాడ్ అక్టోబర్ 15 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సాకేతపురి సారపాకలో వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 21వ శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో ఐదో రోజు కామాక్షి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు వివిధ పుష్పాలతో పుష్పార్చన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 2 వేల మందికి అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టితో తయారు చేసిన అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అన్నప్రసాద వితరణలో మోదుగ ఆకులతో తయారు చేసిన విస్తర్లతోపాటు స్టీల్ గ్లాసులను వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆధ్యాత్మికత, దేశభక్తిని పెంపొందించేలా భగవద్గీత ప్రవచనాలు, లలితా సహస్రనామం, హనుమాన్ చాలీసా పారాయణ



కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.వి. సుబ్రహ్మణ్యం, అధ్యక్షుడు ఎస్. వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శి వై. కామేశ్వరరావు, కార్యదర్శి ఏ. శివశేఖర్, కోశాధికారులు కె. గోపి కిషోర్, జె. గోవర్ధన్, ఆర్గనైజర్ కమల్ సాహు, ఇతర ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## నర్సింగ్‌లో జీఎన్‌ఎమ్ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**అధికార ప్రతినిధి ఉ ఏజీఎం (పర్సనల్) ఎస్. రమేశ్**

**మణుగూరు, అక్టోబర్ 15(మనం న్యూస్):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలోని కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రిలో నిర్వహిస్తున్న సింగరేణి స్కూల్ ఆఫ్ నర్సింగ్లో 2026-2027 విద్యా సంవత్సరానికి సంబంధించి మూడేళ్ల జనరల్ నర్సింగ్ అండ్ మిడ్ వైఫరీ (జి ఎన్ ఎమ్) కోర్సులో ప్రవేశాల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ అధికారులు తెలిపారు. దరఖాస్తుల గడువు తేదీను ఆసక్తి గల అభ్యర్థులు 09.10.2026 నుంచి 23.10.2026 వరకు దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు విధానం: కోర్సులో ప్రవేశాలు, అర్హతలు, దరఖాస్తు విధానం తదితర పూర్తి



వివరాల కోసం తెలంగాణ వైద్య విద్యా శాఖ అధికారిక వెబ్సైట్ ను సందర్శించాలి. ఉచిత సీట్లు: ఈ కోర్సులో మొత్తం 20 ఉచిత సీట్లు అందుబాటులో ఉన్నట్లు సర్క్యులర్లో పేర్కొన్నారు. చలానా వివరాలు: దరఖాస్తు రుసుము చెల్లింపులకు సంబంధించి సర్క్యులర్లో పేర్కొన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చలానా హెడ్లను అనుసరించాలి. అభ్యర్థులకు సూచనగా అర్హత కలిగిన అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసి, ప్రవేశాలకు సంబంధించిన మార్గదర్శకాలను అధికారిక వెబ్సైట్లో పరిశీలించాలని అధికార ప్రతినిధి ఉ ఏజీఎం (పర్సనల్) ఎస్. రమేశ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## భారజల కర్మాగార నూతన జీఎంను కలిసిన దోసపాటి

**అశ్వాపురం, అక్టోబర్ 15 ( మనం న్యూస్ ):** భారజల కర్మాగారం జనరల్ మేనేజర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డి.సి. ఓజాను గురువారం దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఓజా కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి , ఆయన సారద్యంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయనకు అభినందనలతో కూడిన జ్ఞాపికను అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. జిఎంగా హెవీ వాటర్ ప్లాంట్ అభివృద్ధికి, సంస్థ ప్రగతికి డి.సి. ఓజా మరింత కృషి చేయాలని, తన అనుభవం, నాయకత్వంతో సంస్థకు మరింత గుర్తింపు తీసుకురావాలని దోసపాటి ఆకాంక్షించారు. నూతన బాధ్యతలు చేపట్టిన డి.సి. ఓజాకు పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



## భార్య పుట్టింటి నుంచి తిరిగి రాలేదని మనస్తాపం.. వ్యక్తి ఆత్మహత్య

**- మద్యం మత్తులో ఉరివేసుకుని మృతి.. తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు**

**మణుగూరు, అక్టోబర్ 15(మనం న్యూస్):** భార్య పుట్టింటికి వెళ్లి తిరిగి కాపురానికి రావడం లేదనే మనస్తాపంతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శివలింగాపురం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. శివలింగాపురం గ్రామానికి చెందిన బానోత్ సక్రు (38), తండ్రి బొజ్జ, తన భార్య పుట్టింటికి వెళ్లి తిరిగి కాపురానికి రావడం లేదని మనస్తాపానికి గురైనట్లు సమాచారం. ఈ క్రమంలో మద్యం మత్తులో గురువారం ఉదయం 6 గంటల సమయంలో ఉరివేసుకుని మృతి చెందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతుడి తల్లి బానోత్ బుల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించి తదుపరి వివరాలు తెలియాల్సి ఉంది.



## సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన

**అశ్వాపురం, అక్టోబర్ 15 ( మనం న్యూస్ ):** సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై బి. శాంతి సూచించారు. అశ్వాపురం సీఐ ఎస్ హెచ్ ఓ ఎల్లయ్య ఆదేశాల మేరకు గురువారం ఆమె మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, ఏటీఎం పిన్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. సైబర్ నేరగాళ్ల మాయమాటలకు మోసపోకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా ఆర్థిక నష్టాలను నివారించవచ్చని తెలిపారు.



మనం



# పినపాక





## ఇందిరమ్మ ఇళ్ల పథకం

**- పేదల సొంతింటి కల సాకారం**
**- నూతన గృహప్రవేశ వేడుకలో ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు....**

**గుండాల, అక్టోబర్ 15(మనం న్యూస్):** గుండాల మండల పరిధిలోని ముత్తాపురం గ్రామపంచా యతీతూరుబాక గ్రామంలో నాగేంద్ర నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు పాల్గొని,కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు.సొంత ఇల్లు కేవలం నివాసం మాత్రమే కాదని,అది కుటుంబానికి భద్రతతో పాటు ఆత్మగౌరవాన్ని, భవిష్యత్తుపై భరోసాను కల్పిస్తుందని పేర్కొన్నారు.అర్హులైన నిరుపేద కుటుంబాలకు పక్కా గృహాలు అందించి,వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల నెరవేరుతుండటం సంతోషకరమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో పేదల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంగీత, ఎంపీడీవో బాలరాజు,హౌసింగ్ ఏఈ రాజేష్,ఏవో వెంకటరమణ, యం పి ఓ త్రిలోక్, పంచాయతీ సెక్రటరీలు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పొంబోయిన ముత్తయ్య,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి యస్ కె ఖదీర్,మండల అధ్యక్షులు ఊకె బుచ్చయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధార అశోక్, పడుగొనిగూడెం సర్పంచ్ ఈసం సంజీవరావు, రోళ్లగడ్డ సర్పంచ్ బూక్య మంగమ్మ, శెంబునిగూడెం సర్పంచ్ ఈసం సుమలత,శెట్టుపల్లి సర్పంచ్ ధిల్లీ వసంతరావు, దామరతోగు సర్పంచ్ కల్తి కృష్ణారావు,మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, మండల నాయకులు యస్ కె అబ్దుల్ నభి, వంకుడోత్ బీకోజీ, బూక్య శ్రీను,ఎస్ కె వాజీద్ పాషా, ఎస్ కె కాసీం, పోలెబోయిన బాబురావు, వంకుడోత్ రమేష్, యస్ కె ఇశ్రార్, బొంగు చంద్రశేఖర్, పల్లపు రాజేష్,వార్డ్ మెంబెర్స్ ఈసం చంద్రయ్య,జాటోత్ వీరన్న,బానోత్ నరేందర్,బోడ వెంకట్రామ్,ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రైతు దినోత్సవం

**గుండాల, అక్టోబర్ 15(మనం న్యూస్):** తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో పోతిరెడ్డిగూడెం గ్రామంల ో గురువారం మహిళా రైతు



దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోఆర్డినేటర్ భరత్ పాల్గొన్నారు. వ్యవసాయ ఉపకరణాలను పంపిణీ చేశారు. పోతిరెడ్డిగూడెం గ్రామానికి పిండి మిల్లును, పడుగోనిగూడెం గ్రామానికి రైస్ మిల్లును అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి బాబురావు, వ్యవసాయ శాఖ అధికారులు తాతారావు,రేవతి, ఊకె బాబు,మాజీ ఎంపీపీ పెంటకట్ల పాపారావు, వాగబోయిన రామక్క,ఊకె వెంకటేశ్వర్లు, మహిళా రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భూ రీ సర్వేలో తప్పులకు తావులేదు..

**- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు!**
**- బట్టుపల్లిలో భూ రీ సర్వే పనులపై కలెక్టర్ అంకిత్ క్షేత్రస్థాయి పరిశీలన..**
**- కరకగూడెం పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ**
**- మెడికల్ ఆఫీసర్‌కు ఛార్జ్ మెమో..**
**- ఇద్దరు అవుట్‌సోర్సింగ్ జీఎన్ఎంల తొలగింపునకు ఆదేశాలు**







**కరకగూడెం, అక్టోబర్ 15 (మనం న్యూస్):** భూ రీ సర్వేను పారదర్శకంగా నిర్వహించి, రైతుల భూముల హక్కులకు భంగం కలగకుండా భూ హద్దులను ఖచ్చితంగా నిర్ధారించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గురువారం కరకగూడెం మండలంలో పర్యటించిన కలెక్టర్ తొలుత బట్టుపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం కరకగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, సిబ్బంది హాజరు, వైద్య సేవలు, రోగులకు అందుతున్న సౌకర్యాలను సమీక్షించారు.

**భూ రీ సర్వేలో పారదర్శకతకు ప్రాధాన్యం..**

బట్టుపల్లి రెవెన్యూ పరిధిలో సుమారు 1,160 ఎకరాల విస్తీర్ణంలో చేపడుతున్న భూ రీ సర్వే పనుల పురోగతిని కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆధునిక డీజీపీఎస్, జీఎన్ఎస్ఎస్ రోవర్ పరికరాల సహాయంతో భూముల సరిహద్దులను ఖచ్చితంగా గుర్తిస్తూ సర్వే నిర్వహిస్తున్నట్లు అధికారులు వివరించారు. సర్వే నంబర్ల వారీగా భూముల హద్దులను పరిశీలించి, అటవీ భూములు, రైతుల పట్టా భూముల మధ్య ఉన్న సరిహద్దు రాళ్లను గుర్తిస్తూ సాంకేతిక పరికరాల ద్వారా వివరాలను నమోదు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడి వారి పట్టా పుస్తకాలను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో చేపడుతున్న కొలతలను రెవెన్యూ రికార్డులు, పట్టా వివరాలతో సరిపోల్చిన అనంతరమే భూముల హక్కులు, సరిహద్దులను నిర్ధారించాలని సూచించారు. కొండ ప్రాంతాలు, దట్టమైన చెట్ల కారణంగా కొన్ని చోట్ల శాటిలైట్ సిగ్నల్ సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి సరిహద్దు బిందువులను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, భూ రీ సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా, పారదర్శకంగా పనులు నిర్వహించాలని స్పష్టం చేశారు. రైతుల భూముల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా రెవెన్యూ రికార్డులు, పట్టా వివరాలు, క్షేత్రస్థాయి కొలతలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. అటవీ భూములు, పట్టా భూముల మధ్య సరిహద్దుల నిర్ధారణలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రైతులకు ఎదురయ్యే సందేహాలు, సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. రెవెన్యూ, సర్వే, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, భూముల హద్దులపై స్పష్టత తీసుకువచ్చి భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ.. సిబ్బంది తీరుపై కలెక్టర్ ఆగ్రహం..**

అనంతరం కరకగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ అంకిత్ ముందుగా సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. మెడికల్ ఆఫీసర్ రవితేజ అందుబాటులో లేకపోవడానికి గల కారణాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ విషయంపై సిబ్బంది పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. మెడికల్ ఆఫీసర్‌కు ఛార్జ్ మెమో జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అదేవిధంగా మెడికల్ ఆఫీసర్ గైర్హాజరుపై సరైన సమాచారం ఇవ్వకుండా తప్పుడు సమాధానాలు అందించారని పేర్కొంటూ, ఇద్దరు అవుట్‌సోర్సింగ్ జీఎన్ఎంలను విధుల నుంచి తొలగించాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రభుత్వ వైద్య సేవల్లో నిర్లక్ష్యానికి తావివ్వకూడదని స్పష్టం చేశారు.

**రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి..**

ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించడం వైద్యులు, సిబ్బంది ప్రధాన బాధ్యత అని తెలిపారు.వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు హాజరుకావాలని, తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. రోగులకు వైద్యం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో తహసీల్దార్ కాంతయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్, జిపిఓ, సర్వేయర్ సందీప్, బట్టుపల్లి సర్పంచ్ తోలేం రమాదేవి, రెవెన్యూ సిబ్బంది, వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు

**- గుడుంబా తయారీదారుడికి రూ.25 వేల జరిమాన**

**పినపాక, అక్టోబర్ 15 (మనం న్యూస్) :** గుడుంబా తయారీ, విక్రయాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు నిఘా కట్టుదిట్టం చేశారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి తిరిగి గుడుంబా తయారీకి పాల్పడిన వ్యక్తికి పినపాక తహసీల్దార్ రూ.25 వేల జరిమానా విధించారు.పినపాక మండలం దుగినేపల్లికి చెందిన మాలోత్ ముద్దుకృష్ణ గతంలో గుడుంబా తయారు చేస్తూ ఎక్సైజ్ అధికారులకు పట్టుబడటంతో కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. అయినప్పటికీ నిబంధనలు ఉల్లంఘించి మళ్లీ



గుడుంబా తయారు చేస్తుండగా అధికారులు పట్టుకున్నారు. దీంతో మరోసారి కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం ఆయనకు రూ.25 వేల జరిమానా విధించారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ సీఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ మండలవ్యాప్తంగా గుడుంబా తయారీ, విక్రయాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి మళ్లీ అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గుడుంబా తయారీ, విక్రయాలకు స్వస్తి పలకాలని సూచించారు.

## కన్యకా పరమేశ్వరి అమ్మవారి

# నవరాత్రులు నామమాత్రమేనా?






**- గత వైభవం ఏమైంది..**
**పూజా కార్యక్రమాలు ఎందుకు తగ్గాయి?**
**- కమిటీ ఏర్పాటు చేయకుండా పెత్తనం చెలాయించడమెందుకు? గతంలో నిర్వహించిన వైభవం ఇప్పుడు ఎందుకు కనిపించడం లేదు?**
**- ఉదయం 5 గంటలకే ఆలయం తెరిచి అభిషేకాలు, శ్రీచక్ర కుంకుమార్చనలు నిర్వహించాలని భక్తుల డిమాండ్**

**కొత్తగూడెం టౌన్ అక్టోబర్ 15(మనం న్యూస్):** భక్తి పేరుతో గొప్పలు చెప్పుకోవడం కాదు.. భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కల్పించేలా పూజా కార్యక్రమాలు నిర్వహించడమే నిజమైన సేవ. కానీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో గతంలో ఉన్న నవరాత్రి ఉత్సవాల వైభవం ఇప్పుడు కనిపించడం లేదని స్థానిక ఆర్యవైశ్య కుటుంబాలు, మహిళలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు వందలాది మంది భక్తులతో కళకళలాడిన ఆలయంలో ప్రస్తుతం పూజా కార్యక్రమాలు పరిమితంగా జరుగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. అమ్మవారి నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పుకుంటున్న నిర్వాహకులు.. గతంలో మాదిరిగా ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఎందుకు నిర్వహించడం లేదని భక్తులు ప్రశ్నిస్తున్నారు.

**గత వైభవం ఎక్కడ.. ఇప్పుడున్న శ్రద్ధ ఏది?**

శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ఆర్యవైశ్య సమాజం తమ కులదైవంగా భావించి పూజిస్తుంది. అలాంటి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించాల్సిన బాధ్యత ఆలయ నిర్వహకులపై ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

గతంలో దారా రామ నరసింహారావు కమిటీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహించేవారని స్థానికులు గుర్తుచేస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు తొమ్మిది రకాల అలంకరణలు, శ్రీచక్ర పూజలు, కుంకుమార్చనలు తదితర కార్యక్రమాలు నిర్వహించడంతో ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చేవారని చెబుతున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించి, ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించేవారని పేర్కొంటున్నారు.



ఇప్పుడున్న అమ్మవారి టెంపుల్




ఆ తర్వాత ఒక సంవత్సరం కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన వందనపు సూర్యప్రకాశరావు హయాంలోనూ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరిగాయని స్థానికులు గుర్తుచేస్తున్నారు. అయితే, 2016 సంవత్సరం నుంచి గతంలో నిర్వహించిన స్థాయిలో పూజా కార్యక్రమాలు జరగడం లేదని ఆర్యవైశ్య పెద్దలు, మహిళలు ఆరోపిస్తున్నారు. గతంలో ఉన్న ఆధ్యాత్మిక వైభవం ఏమైందని, సంప్రదాయ పూజా కార్యక్రమాలను కొనసాగించడంలో ప్రస్తుత నిర్వాహకులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని వారు నిలదీస్తున్నారు.

**విగ్రహానికి పూజలేనా.. భక్తుల మనోభావాలకు విలువ లేదా?**

ప్రస్తుతం అమ్మవారి ఆలయంలో ప్రధాన విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్నప్పటికీ, గతంలో మాదిరిగా విస్తృత స్థాయిలో నవరాత్రి పూజా కార్యక్రమాలు జరగడం లేదని స్థానికులు చెబుతున్నారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి తొమ్మిది రకాల అలంకరణలు, శ్రీచక్ర పూజలు, కుంకుమార్చనలు నిర్వహిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. నవరాత్రి ఉత్సవాలు అంటే కేవలం రోజువారీ పూజలు నిర్వహించి ముగించడం కాదని, అమ్మవారి వైభవాన్ని చాటిచెప్పేలా సంప్రదాయ కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉంటుందని భక్తులు పేర్కొంటున్నారు. ఒకప్పుడు వందలాది మంది భక్తులు ఆలయానికి వచ్చి పూజల్లో పాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించేవారని.. ఇప్పుడు అలాంటి వాతావరణం కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఉదయం 7 గంటల తర్వాతే ఆలయం తెరవడంపై అభ్యంతరాలు**

నవరాత్రి రోజులైనా ఆలయాన్ని తెల్లవారుజామున తెరిచి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించాల్సిన అవసరం ఉందని స్థానిక ఆర్యవైశ్య కుటుంబాలు కోరుతున్నాయి. ప్రస్తుతం ఉదయం 7 గంటల తర్వాతే ఆలయం తెరుస్తున్నారని, దీంతో తెల్లవారుజామున అమ్మవారిని దర్శించుకోవాలనుకునే భక్తులకు అవకాశం లేకుండా పోతోందని వారు చెబుతున్నారు.

కనీసం నవరాత్రి తొమ్మిది రోజులైనా ఉదయం 5 గంటలకే ఆలయాన్ని తెరిచి అమ్మవారికి అభిషేకాలు నిర్వహించాలని, విజయదశమి రోజున కూడా ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు అనుకూలమైన సమయాల్లో ఆలయాన్ని తెరవడం, పండుగల సమయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆలయ నిర్వాహకుల బాధ్యత కాదా? అని ప్రశ్నిస్తున్నారు.

**కమిటీ ఏర్పాటు చేయకుండా నిర్వహణ ఎలా?**

ఆలయ నిర్వహణకు సంబంధించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి, పూజా కార్యక్రమాల నిర్వహణలో పారదర్శకత పాటించాలని స్థానికులు కోరుతున్నారు. ఆర్యవైశ్య అన్నదాన సత్రం కమిటీ సభ్యులే ఆలయ వ్యవహారాలను నిర్వహిస్తున్నారని, ప్రత్యేకంగా అమ్మవారి ఆలయ కమిటీని ఏర్పాటు చేయకుండా తామే అన్ని బాధ్యతలు నిర్వహిస్తున్నట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు స్థానికుల నుంచి వ్యక్తమవుతున్నాయి. అమ్మవారి ఆలయం అనేది ఏ ఒక్కరి వ్యక్తిగత వ్యవహారం కాదని, సమాజంలోని భక్తులందరి విశ్వాసానికి సంబంధించినదని వారు స్పష్టం చేస్తున్నారు. ఆలయ నిర్వహణ, పూజా కార్యక్రమాల విషయంలో సమాజంలోని పెద్దలు, మహిళలు, భక్తుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచిస్తున్నారు. గతంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలను తిరిగి ప్రారంభించేందుకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఆలయ కమిటీ ఏర్పాటు చేసి, పూజల నిర్వహణకు స్పష్టమైన ప్రణాళిక రూపొందించి, భక్తులకు సమాచారం అందించాలని కోరుతున్నారు.

**నవరాత్రుల పేరుతో గొప్పలు కాదు.. ఆచరణలో భక్తి కనిపించాలి!**

అమ్మవారి నవరాత్రులను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పుకోవడం కన్నా, భక్తులు కోరుకుంటున్న సంప్రదాయ పూజా కార్యక్రమాలను ఆచరణలో నిర్వహించడం ముఖ్యమని స్థానిక ఆర్యవైశ్య పెద్దలు, మహిళలు అభిప్రాయపడుతున్నారు. గతంలో శ్రీచక్ర పూజలు, కుంకుమార్చనలు, తొమ్మిది రోజుల ప్రత్యేక అలంకరణలతో ఆలయం భక్తులతో కళకళలాడేదని గుర్తుచేస్తూ.. ఇప్పుడు ఆ స్థాయి కార్యక్రమాలు ఎందుకు నిర్వహించడం లేదని నిలదీస్తున్నారు. దారా రామ నరసింహారావు, వందనపు సూర్యప్రకాశరావు హయాంలో జరిగిన పూజా వైభవాన్ని తిరిగి తీసుకురావడానికి ప్రస్తుత నిర్వాహకులు సిద్ధంగా ఉన్నారా? ఆలయానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తారా? నవరాత్రి తొమ్మిది రోజుల పాటు తెల్లవారుజామున అభిషేకాలు, శ్రీచక్ర పూజలు, కుంకుమార్చనలు నిర్వహిస్తారా? అన్న ప్రశ్నలకు నిర్వాహకులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. అమ్మవారి ఆలయం భక్తుల విశ్వాసానికి ప్రతీక. ఆ విశ్వాసాన్ని కాపాడాలంటే సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. గత వైభవాన్ని పునరుద్ధరించి, భక్తుల మనోభావాలకు గౌరవం ఇవ్వాలని స్థానిక ఆర్యవైశ్య కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా దారా మల్లికార్జునరావు ఏకగ్రీవ ఎంపిక



**- పోటీ లేకుండానే నామినేషన్‌తో బాధ్యతలు..**
**దమ్మపేట మాజీ వైస్ ఎంపీపీకి దక్కిన గౌరవం**

**దమ్మపేట: అక్టోబర్ 15 :(మనం న్యూస్ ):** ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా దమ్మపేట మండలానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు ఎంపికయ్యారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించిన డిస్ట్రిక్ట్ గవర్నర్ నామినేషన్ల ప్రక్రియలో ఆయన ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో, ఇతరుల నుంచి నామినేషన్లు రాకపోవడంతో ఆయన ఎంపికకు మార్గం సుగమమైంది. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ బాధ్యతలు ఆయనకు దక్కాయి.

**సేవా రంగంలో మరింత విస్తృత బాధ్యతలు**

గతంలో దమ్మపేట మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా (వైస్ ఎంపీపీ) పనిచేసిన దారా మల్లికార్జునరావు,కు ఈ బాధ్యతలు దక్కడం పట్ల స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది. ప్రజాప్రతినిధిగా పనిచేసిన అనుభవంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణలో మరింత [illegible] వ్యవహరించేందుకు ఈ పదవి అవకాశం కల్పిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, ఆరోగ్య అవగాహన, రక్తదాన శిబిరాలు, పేద విద్యార్థులకు సహాయం, నిరుపేద కుటుంబాలకు చేయూత వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రాధాన్యం ఇవ్వవచ్చు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని క్లబ్ సభ్యులను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను విస్తరించాల్సిన బాధ్యత డిస్ట్రిక్ట్ గవర్నర్‌పై ఉంటుంది.

దమ్మపేటకు గుర్తింపు ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా దారా మల్లికార్జునరావు ఎంపిక కావడం దమ్మపేట ప్రాంతానికి గుర్తింపు తీసుకువచ్చే పరిణామంగా స్థానికులు భావిస్తున్నారు. ఆయన నాయకత్వంలో వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి, సమాజంలోని పేదలు, విద్యార్థులు, అవసరంలో ఉన్న కుటుంబాలకు ప్రయోజనం చేకూరాలని ఆకాంక్షిస్తున్నారు. డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా ఎంపికైన దారా మల్లికార్జునరావు,కు పలువురు అభినందనలు తెలుపుతూ, ఆయన తన బాధ్యతలను సమర్థంగా నిర్వహించి మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని ఆకాంక్షిస్తున్నారు.